నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
శనివారం
07.02.2026

# గెలిపించే బాధ్యత మీది.. అభివృద్ధి నాది!

## - మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మంత్రి పొంగులేటి





- బీఆర్ఎస్ పాలనపై ధ్వజం
అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ

**ఖమ్మం, నీలగిరి వార్త ఫిబ్రవరి 6:**

"గత పదేళ్ల పాలనలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే కనీస జ్ఞానం కూడా ఆనాటి 'దొర'కు లేకపోయింది. కానీ మా ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇచ్చే బాధ్యత నాది. మీరు అభ్యర్థులను గెలిపించండి.. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటాను" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం సాయంత్రం ఏదులాపురం మున్సిపాలిటీలోని 1,21,19, 18,31, 32,17, 14,16వ వార్డుల్లో ఆయన విస్తృతంగా రోడ్ షో నిర్వహించారు.

**మాయ మాటలు నమ్మొద్దు..**

రెడ్డిపల్లి (1వ వార్డు) నుంచి ప్రారంభమైన ఈ రోడ్ షో ముత్తగూడెం, గొల్లగూడెం, బారుగూడెం మీదుగా ఏదులాపురం, మద్దులపల్లి, తెల్దారుపల్లి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభల్లో మంత్రి మాట్లాడుతూ.. ఎన్నికలు రాగానే రంగు రంగుల కండువాలు వేసుకుని మాయ మాటలు చెప్పేందుకు వస్తారు. గతంలో 'వరి వేస్తే ఉరి' అని రైతులను భయపెట్టిన వారు నేడు ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు?" అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు ధరతో పాటు బోనస్ ఇచ్చి రైతులను ఆదుకుంటోందని గుర్తు చేశారు.

**సొంతింటి కల నెరవేరుస్తాం..**

పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఏదులాపురం మున్సిపాలిటీలో మొదటి విడత కింద ఇప్పటికే 587 ఇళ్లు మంజూరు చేశామని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే రెండో విడత జాబితాను విడుదల చేస్తామని ప్రకటించారు. ఇళ్ల స్థలాలు లేని అర్హులైన పేదలకు స్థలాలు కేటాయిస్తామని భరోసా ఇచ్చారు.

**హోరెత్తిన రోడ్ షో..**

మంత్రి పర్యటనకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. మహిళలు హారతులతో స్వాగతం పలకగా, పార్టీ శ్రేణులు బాణసంచా కాల్చి, నినాదాలతో హోరెత్తించారు. ఆయా వార్డుల అభ్యర్థులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజమే ఆవిష్కరించబడాలి

## - ఆర్.పి.వి ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సాదిక్ అలీ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 6:**

మూర్ఖత్వపు పరిమళాలు వెదజల్లబడుతున్న ఈ కాలంలో సమాజమే ఆవిష్కరించబడాల్సిన అవసరం ఉందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక (ఆర్.పి.వి) ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ అన్నారు. శుక్రవారం నిజాంపేటలో క్యాపిటల్ ఇన్ఫర్మేషన్ పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంపై ఉద్దేశపూర్వక దాడులు జరిగినప్పుడు ఆ సమాజంలోని సభ్యులు ప్రతిఘటించకపోతే కాలక్రమేణా అదే సమాజం అంతమైపోతుందని హెచ్చరించారు. అందుకే రాజ్యాంగ విలువల ఆధారంగా సమాజం మళ్లీ ఆవిష్కరించబడాలని పిలుపునిచ్చారు. సమాజం మారాలంటే ముందుగా మన ఆలోచనలు మారాలని, మార్పు చట్టాలతో కంటే చైతన్యంతోనే వస్తుందని ఆయన స్పష్టం చేశారు. అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యం, అసమానతలను ఖండించే స్వరం, మానవత్వాన్ని నిలబెట్టే సంకల్పం ప్రతి ఒక్కరిలో వెలిగినప్పుడే నిజమైన పరివర్తన మొదలవుతుందని తెలిపారు. అభివృద్ధి అంటే కేవలం రోడ్లు, భవనాలు కాదని; గౌరవం, సమానత్వం, అవకాశాల సమన్వయమే సార్థక అభివృద్ధి అని పేర్కొన్నారు. విద్య, ఆరోగ్యం, ఉపాధిఈ మూడింటిపై సమాజం సమానంగా నిలబడినప్పుడే ప్రజాస్వామ్యానికి ప్రాణమైన ఐక్యత బలపడుతుందని సాదిక్ అలీ అన్నారు. నిన్నటి తప్పులను సరిదిద్దుకుంటూ, నేటి బాధ్యతను స్వీకరిస్తూ, రేపటి తరాలకు న్యాయం చేసే దిశగా అడుగులు వేయాలని సూచించారు. వ్యక్తి మారితే కుటుంబం, కుటుంబం మారితే గ్రామం, గ్రామం మారితే దేశంఅలా మార్పు చక్రం తిరగాలన్నారు. అందుకే 'సమాజమే ఆవిష్కరించబడాలి' అన్న సందేశాన్ని



పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి వి నిజాంపేట విభాగానికి చెందిన నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నిజాంపేట అధ్యక్షులు డా. ఖిజరుల్లా, కార్యదర్శి మొహమ్మద్ అహ్మద్ (మున్నా), సలహాదారు హబీబ్, మాజీ కార్పొరేటర్ మజీద్, డా. ఫయాజ్, రజీయుద్దీన్, జహూర్, మౌలాలి, మహబూబ్, ముజఫ్ఫర్, మహబూబ్ అలీ, అబ్దుల్ నబీ, షఫీక్, ఇల్లియాస్, ఇమామ్, ఆజం తదితరులు పాల్గొన్నారు. సమాజంలో రాజ్యాంగ విలువల పరిరక్షణ, సామాజిక చైతన్యాన్ని పెంపొందించడంలో ఆర్ పి వి పాత్ర కీలకమని పేర్కొంటూ, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని వారు ఆకాంక్షించారు.

# పరకాల పట్టణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకుందాం పరకాల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేద్దాం.
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శుక్రవారం పరకాల మున్సిపాలిటీ ఎన్నికలలో భాగంగా 1,2,10,11,13 వార్డులలో టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి తో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి గారు ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని పరకాల పట్టణ అభివృద్ధికి తోడ్పడుదాం అన్నారు. కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించడానికి పట్టణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని, టిఆర్ఎస్ బిజెపి నాయకుల మోసపూరిత మాటలను నమ్మవద్దని అనార్రు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి గెలిపించుకుంటే, పట్టణానికి మరిన్ని నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. పట్టణాన్ని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతున్నామని ఒక ప్రత్యేకమైన డిపిఆర్ వ్యవస్థతో సిసి రోడ్, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీరు, మరిన్ని వసతులతో అభివృద్ధి చేస్తున్నామన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు అభివృద్ధి సంక్షేమం పేరుతో దోచుకున్నారని, కాంగ్రెస్ ప్రజా



ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 రూ గ్యాస్ సిలిండర్, రెండు లక్షల లోపు రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర సంక్షేమ పథకాల అందిస్తున్నామని తెలిపారు.

# కాంగ్రెస్ హయాంలోనే ఖేడ్ అభివృద్ధి

- 7 , 8 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎన్నికల ప్రచారం.
- కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు.

**నీలాగిరి వార్త నారాయణఖేడ్ ఫిబ్రవరి 6 :**

కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అన్ని రంగల్లో నారాయణఖేడ్ ప్రాంతం అభివృద్ధి చెందిందని ఉమ్మడి మెదక్ జిల్ల మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ శెట్కార్ అన్నారు. శుక్రవారం 7,8వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా నగేష్ శెట్కార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కోసం ఎన్నో సంక్షేమపథకాలు ప్రవేశ పెట్టారు అన్ని అయన అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను భారీ మెజారిటీతో గెల్పించాలని నాగేష్ శెట్కార్ కోరారు. ఈ నెల 11న జరిగె మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కి ప్రజలు ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అభివృద్దే ధ్యేయంగా పని చేస్తా

- మున్సిపల్ 12వ వార్డులో బీజేపీ కి ప్రజల బ్రహ్మరథం.
- అభ్యర్థి మాణిక్యం కు యువత మద్దతు.ఆశీర్వదించి పట్టం కట్టండి.
- 12వ వార్డు బీజేపీ కౌన్సిలర్ పూచీని మాణిక్యం

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఫిబ్రవరి 6 :**



12 వ వార్డు అభివృద్దే ధ్యేయంగా పని చేస్తానని ఓటర్లు భారీ మెజారిటీతో గెలిపించాలని 12 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పూచీని మాణిక్యం ఓటర్లను కోరారు ఎన్నికల సందర్భంగా శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చిత్త శుద్ధి తో పని చేస్తానని ఆశీర్వాదించాలని వార్డు అభివృద్ధికి మురికి కాలువల నిర్మాణం, పరిశుద్య పనులు, మంచి నీటి సమస్య పరిష్కరిస్తానాన్నారు ప్రజా సేవ చేసేందుకు కాన్సిలర్ గా తనకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు. కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానాన్నారు. బీజేపీ పార్టీ కి ఓటు వేసి భారీ మెజారిటీ తో నన్ను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. జరుగుతున ఎన్నికలలో కమలం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.

# ఆశీర్వదించండి: అభివృద్ధి చేస్తా

## - 6 వ వార్డు బిఆర్ ఎస్ కౌన్సిలర్ సతీష్

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఫిబ్రవరి 6 :**

నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని 6 వ వార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పక అమలు చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటనన్ని 6వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కాన్సిలర్ అభ్యర్థి సతీష్ అన్నారు మున్సిపల్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పాటు ప్రజలకు సేవకునిగా పని చేసేందుకు 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి గా పోటీచేస్తున్నాని , వార్డు ప్రజలు ఆదరించి ఆశీర్వదించలని ఆయన కోరారు. 6వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా వారికి అండగా ఉంటానన్నారు . శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక ప్రణాళిక చేస్తానని డ్రైనేజీ వ్యవస్థ,సీసీ కెమెరాలు, పచ్చదనం పరిశుభ్రత, సిసి రోడ్లు, తదితర పనులు చేస్తానన్నారు మున్సిపల్ ఎన్నికలో కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ప్రతి విద్యార్థి కి, ప్రతి కుటుంబానికి , అన్నగా,తమ్మునిగా అండగా ఉంటానని స్పష్టం చేశారు.



# జాతీయ విద్యా విధానంపై అవగాహన కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో ఈనెల 17 నుంచి 27 వరకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కొత్తగా రూపొందించిన జాతీయ విద్యా విధానం అంశంపై ఆన్లైన్ అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె ప్రతాపరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ప్రొఫెసర్ రామచంద్రం, పాలక మండలి సభ్యురాలు బొద్దిరెడ్డి రమాదేవి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ కమ్ సదస్సు కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, యూనివర్సిటీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మమత, డాక్టర్ ఈ సుజాత, డాక్టర్ గిరి ప్రసాద్ పాల్గొన్నారు.



# యాంత్రిక సమాజంలో మారుతున్న మానవ సంబంధాలు

నీలగిరి వార్త ప్రతినిధిషాద్ నగర్

06/02/2026

నేటి ఆధునిక సమాజం సాంకేతికంగా ఎంతో పురోగమించినప్పటికీ, భావోద్వేగ పరంగా ఎక్కడో వెనుకబడిపోతోందన్నది కాదనలేని వాస్తవం. ఒకప్పుడు మనుషుల మధ్య ఉండే 'ప్రేమ, ఆప్యాయత' స్థానంలో నేడు 'అవసరం, ప్రయోజనం' వచ్చి చేరాయి.ముఖ్యమైన మార్పులు మరియు విశ్లేషణ

**డిజిటల్ కనెక్టివిటీ - ఎమోషనల్ డిస్టెన్స్:**

మనం సోషల్ మీడియాలో వందల మందితో టచ్‌లో ఉంటున్నాం కానీ, మనసు విప్పి మాట్లాడటానికి ఒక్కరు కూడా లేని ఒంటరితనాన్ని అనుభ విస్తున్నాం. "లైకులు, కామెంట్లు" తాత్కాలిక సంతోషాన్ని ఇస్తున్నాయి తప్ప, లోతైన బంధాలను నిర్మించలేకపోతున్నాయి.

**విలువలకు బదులు ప్రయోజనాలకే ప్రాధాన్యత:**

నేటి సమాజంలో సంబంధాలు ఎక్కువగా 'గివ్ అండ్ టేక్' (+ఆజవ ఖఅ ఖుఎవ) ధోరణిలో సాగుతున్నాయి. ఒక వ్యక్తి వల్ల మనకు ఏం ఉపయోగం ఉంటుంది అనే కోణంలోనే పరిచయాలు మొదలవుతున్నాయి. ప్రయోజనం తీరిపోగానే బంధాలు బలహీనపడుతున్నాయి.

**సహనం మరియు ఓర్పు తగ్గడం:**

వేగవంతమైన జీవనశైలి వల్ల మనుషుల్లో ఓర్పు నశిస్తోంది. చిన్న చిన్న విభేదాలకే విడాకులు తీసుకోవడం లేదా స్నేహాలను తెంచుకోవడం వంటివి పెరిగిపోతున్నాయి. అవతలి వ్యక్తి కోణంలో ఆలోచించే 'సహానుభూతి' (జుఎజూఫ్తృఎ) క్రమంగా కరువవుతోంది.

**కృత్రిమ మేధస్సు మరియు యాంత్రిక జీవనం:**

మనుషుల మధ్య సంభాషణల కంటే గ్యాడ్జెట్స్‌తో గడిపే సమయం పెరిగింది. ఉమ్మడి కుటుంబాల నుంచి వ్యష్టి కుటుంబాలకు మారడం వల్ల పిల్లల్లో సామాజిక స్పృహ, బంధాల పట్ల గౌరవం తగ్గుతున్నాయి.పరిష్కార మార్గం ఏంటి?మళ్ళీ మనం 'మనిషిని మనిషిగా' ప్రేమించడం నేర్చుకోవాలి. సెల్ ఫోన్లకు ఇచ్చే ప్రాధాన్యతను పక్కన ఉన్న మనుషులకు ఇవ్వాలి. బంధాలలో నాణ్యత ఉండాలే తప్ప కేవలం సంఖ్య కాదు.చివరగా సంబంధాలు అనేవి కేవలం రక్త సంబంధాలు లేదా స్నేహాలు మాత్రమే కాదు.. అవి ఒక వ్యక్తి మానసిక ఆరోగ్యానికి పట్టుకొమ్మలు. ఈ యాంత్రిక ప్రపంచంలో మనల్ని మనం కోల్పోకుండా ఉండాలంటే, తోటి మనిషితో హృదయ



పూర్వకమైన అనుబంధాన్ని పెంచుకోవడం అత్యవసరం. సేకరణ :నీల రవీందర్ సామాజిక కార్యకర్త షాద్ నగర్.

# హఫీజ్పేట్ సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన కాంగ్రెస్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్ మరియు యూత్ కాలనీల్లో నూతనంగా చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన కాలనీ వాసులతో ముఖాముఖి మాట్లాడి, రోడ్డు పనుల నాణ్యతను మరియు ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ నివాసితులు పాల్గొన్నారు.



# బిటి రోడ్ల నిర్మాణ పనుల ను పరిశీలించిన పి ఎ సి చైర్మన్ గాంధీ

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

మాదాపూర్ డివిజన్ పరిధిలోని గోకుల్ ప్లాట్స్ కాలనీ లో గోకుల్ ప్లాట్స్ చౌరస్తా నుండి మహేంద్ర అశ్విత వరకు రూ. 1 కోటి 45 లక్షల రూపాయల అంచనా వ్యయం తో నూతనంగా చేపడుతున్న బి టి రోడ్డు నిర్మాణ పనులను అర్ధరాత్రి ఆకస్మికంగా వెళ్లి తెల్లవారుజామున వరకు అక్కడే ఉండి స్వయంగా పరిశీలించిన పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని గాంధీ గారు తెలియచేసారు. అదేవిధంగా మాదాపూర్ డివిజన్ అభివృద్ధికి బాటలు వేస్తూ శుక్రవారం రోజు గోకుల్ ప్లాట్స్ కాలనీ లో గోకుల్ చౌరస్తా నుండి మహేంద్ర అశ్విత వరకు 1 ఒక కోటి 45 లక్షల రూపాయలతో బిటి రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించుకోవడం చాల సంతోషకరం విషయం అని, గోకుల్ ప్లాట్స్ కాలనీ దశ దిశ ను మార్చామని, పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశామని, అసంపూర్తిగా మిగిలి పోయిన పనులను పూర్తి చేస్తామని, కాలనీ లో జరుగుతున్న రోడ్డు పనులను అర్థ రాత్రి ఆకస్మికంగా వెళ్లి తెల్లవారు జామున వరకు అక్కడే ఉండి స్వయంగా నాణ్యత ప్రమాణాలను పరిశీలించడం జరిగినది అని పి ఎ సి చైర్మన్ గాంధీ తెలియ చేసారు. అదేవిధంగా మాదాపూర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని బి టి రోడ్ల వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని , ప్రజలకు ట్రాఫిక్ రహిత ,సుఖవంతమైన ,మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని, ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని గాంధీ చెప్పడం జరిగినది. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు



పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పి ఎ సి చైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించడం జరిగినది , ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలిపిస్తామని ,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని గాంధీ గారు చెప్పడం జరిగినది. నియోజకవర్గ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని ,అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని ,నియోజకవర్గాన్ని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని పి ఎ సి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో నాయకులు బ్రిక్ శ్రీనివాస్, గుమ్మడి శ్రీనివాస్, పూర్ణ , కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ లో చేరిన కొంచ శివరాజ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త

దశాబ్ద కాలంలో ప్రజల మధ్య ఉంటూ ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కొంచ శివరాజ్ ముదిరాజ్ వారి అనుచరులతో సహా బీఆరెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కొంచ శివరాజ్ కు బీఆరెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సుమారు స్థానిక కార్యకర్తలు 300 మంది బీఆరెస్ తీర్థం పుచ్చుకోవడం స్థానికంగా సంచలనంగా మారింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలు "ఖాన్ గ్రేస్" అరాచక పాలనలో విసుగెత్తి పోయారని ఎద్దేవా చేశారు. రానున్న జీహెచ్ ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చరమగీతం పాడి, బీఆరెస్ పార్టీకి పట్టాం కడతారాని అన్నారు. ఈసందర్భంగా పార్టీ లో చేరిన కొంచ శివరాజ్ ముదిరాజ్ ను అభినందించారు. ఈసందర్భంగా శివరాజ్ మాట్లాడుతూ, బీఆరెస్ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తానని, పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండీ ప్రజా సేవకై కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక బీఆరెస్ మహిళా నాయకులు రోజా, కొంచె ప్రేమ్ కుమార్, శ్రీధర్, కిరణ్, నర్సింగ్, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# వికారాబాద్ జిల్లాలో నాలుగు చైర్మన్ స్థానలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుంది

- జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు ,ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి





తాండూరు,పిబ్రవరి 6 నీలగిరి వార్త :

వికారాబాద్ జిల్లాలో నాలుగు చైర్మన్ స్థానలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా తాండూర్ మున్సిపల్ పరిధిలోని పాత తాండూర్, గాంధీ చౌక్ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు శ్రీధర్ బాబు, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి , డీసీసీ అధ్యక్షులు ధారసింగ్ నాయక్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూమీ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి విద్యవంతులకు, యువకులకు, పార్టీ కోసం కష్టపడ్డ వారికీ పార్టీ అభ్యర్థులుగా అవకాశం ఇచ్చారన్నారు.సామాజిక న్యాయం పాటిస్తూ బీసిలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పాలనలో పాత తాండూర్ కొత్త తాండూర్ కాబోతుందని చెప్పారు. రెండేళ్ళ పాలనలో ప్రతి కుటుంబంకు ప్రభుత్వం నుంచి ఏదో ఒక సంక్షేమ పథకం అందించడం జరిగిందన్నారు. గతంలో కరెంటు చార్జీలు పెరిగితే రోడ్లపై ధర్నాలు చేస్తే మన ప్రభుత్వంలో ఉచిత విద్యుత్ అందిస్తున్నాం అన్నారు. ప్రజాప్రభుత్వంలో దాదాపు 50 వేల పైగ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. త్వరలో ప్రభుత్వ ఉద్యోగలకు నోటిఫికేషన్స్ విడుదల చేయనున్నట్లు తెలిపారు. బీజేపీ - బిఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయని ఆరోపించారు.ఎమ్మెల్యే మనోహర్రెడ్డి మాట్లాడుతూనేను మాటలు చెప్పను, శిలాఫలకాలు వేయను, పని చేసి చూయిస్తాన్నారు. తాండూర్ రాజకీయాలలో ఎన్నడూ లేని విధంగా సామాజిక న్యాయం పాటిస్తూ సీట్ల కేటాయింపు జరిగిందన్నారు. సాంప్రదాయ రాజకీయాలకు చెక్ పెడుతూ కొత్తవారికి అవకాశం ఇచ్చాం అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరుపున బరిలో ఉన్న అభ్యర్థులకు మీ ఇంటి బిడ్డగా భావించి ఓటెయ్యండి అని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు, పట్టణ నాయకులు, ఇంచార్జి లు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురావేస్తాం

- ఇంటింటి ప్రచారంచేసిన 12 వ వార్డు అభ్యర్థి నీరజ బాల్ రెడ్డి

తాండూరు,జనవరి 6 నీలగిరి వార్త:

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురావేస్తామని నీరజ బాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా తాండూరు పట్టణంలోని 12వ వార్డులో ఇంటింటి ప్రచారం చేశారు. కాంగ్రెస్ పార్టీ ని ఆదరించి ఓటు వేస్తే మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. మున్సిపల్ ఎన్నికలలోకాంగ్రెస్ జెండా ఎగుర వేయడం ఖాయమన్నారు.



# కొందుర్గు.. చౌదరిగూడ.. చమక్.. చమక్..

- హైమాస్ట్, వీధిలైట్ ల కోసం రూ.5.36 కోట్లు..
- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటన..
- నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలకు ఈ వెలుగులు: ఎమ్మెల్యే

నీలగిరి వార్త ప్రతినిధి

షాద్ నగర్ 06/02/2026

నియోజకవర్గంలో అత్యంత వెనుకబడిన కొందుర్గు, జిల్లేడు చౌదరిగూడా మండలాలకు వెలుగులు పంచాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా రూ.5.36 కోట్లు మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఈ నిధుల ద్వారా రెండు మండలాలలో మారుమూల గ్రామాలు, అత్యవసర పరిస్థితులు ఉన్న గ్రామాలు, మండల కేంద్రాలలో వీధిలైట్లు, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు కాంగ్రెస్ యువ నేత జితేందర్ రెడ్డి వెల్లడించారు. ఆయా మండలాలలో గ్రామాల పరిధిని బట్టి నిధులు మంజూరు చేసి ఈ సదుపాయాలు కల్పిస్తామని స్పష్టం చేశారు. సాధారణంగా పట్టణ ప్రాంతాలలో మాత్రమే ఉండే ఈ సౌకర్యం మారుమూల గ్రామాలకు కూడా అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంకల్పించింది అన్నారు. మారుమూల గ్రామాల సైతం అభివృద్ధి చెందినప్పుడే తన లక్ష్యం నెరవేరుతుందని స్పష్టం చేశారు. కొందుర్గు, జిల్లేడు చౌదరిగుడా మండలాలు గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా వెలుకబడ్డాయని, ఆ మండలాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తమ తమ మండలాలకు విద్యుత్ కాంతులు అందజేయడం పట్ల ఆయా మండలాల నాయకులు, ప్రజలు ఎమ్మెల్యేకు



మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు..

# ఘనంగా మాంగల్య షాపింగ్ మాల్ ప్రారంభం

ఎల్బీనగర్ నీలగిరి వార్త( ఫిబ్రవరి 6) :

కర్మన్ఘాట్ లో మంగళ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంలో ప్రముఖ సినీనటి శ్రీ లీల సందడి చేశారు. కర్మన్ గట్టు లో నూతనంగా ఏర్పాటు చేసిన మాంగల్య షాపింగ్ మాల్ సినీ నటి శ్రీలీల మొదట జ్యోతి ప్రజ్వలన చేసి శుక్రవారం ఘనంగా ప్రారంభించారు . అనంతరం ఆమె మాట్లాడుతూ అన్ని శుభకార్యాలకు పండుగలకు అన్ని వెరైటీ డిజైన్లతో అందుబాటులో కలవని ఆమె తెలిపారు అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ కర్మన్ గట్టు పరిసర ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తమ షాపింగ్ మాల్ ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు మా వద్ద అన్ని రకాల వెరైటీ డిజైన్లతో కూడిన వస్త్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



# లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో డిండిలో ఉచిత మెగా వైద్య శిబిరం

**డిండి దేవరకొండ నీలగిరి వార్త**

ప్రజా ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తూ ఆరోగ్యకరమైన గ్రామాలుగా తీర్చిదిద్దడం కోసం తమవంతుగా లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ పనిచేస్తుందని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం డిండి పట్టణంలోని శిరిడి సాయిబాబా దేవాలయంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని వంగాల అల్వాల్ రెడ్డి శశికళ దంపతుల తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి మాట్లాడుతూ వంగాల చిన్న కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారుడు వంగాల అల్వాల్ రెడ్డి కోడలు శశికళ ఆర్థిక సహాయంతో హైదరాబాద్ యశోద ఆసుపత్రి వైద్య బృందంచే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించగా (305) మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందించామని తెలిపారు. ఈ క్యాంపులో గుండె ,కంటి, బీపీ ,షుగర్ ,ఆర్థో ,జనరల్ ఫిజీషియన్ శ్రీవైద్య నిపుణులు, ఈసీజీ, వైద్యులతో పరీక్షలు నిర్వహించి 31 కంటి ఆపరేషన్ అవసరమైన వారికి గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి ప్రధాన కార్యదర్శి లకుమారపు మల్లయ్య, డిండి సర్పంచ్ రవి , సాయిబాబా దేవాలయం చైర్మన్ పానుగంటి లక్ష్మీనరసింహ, క్యాంపు చైర్మన్ నీలా బుచ్చయ్య, కో చైర్మన్ కడారి బలరాం , జెడ్ సి వనం శ్రీనివాసులు, వంగాల అల్వాల్ రెడ్డి, శశికళ, ఆప్తమలిస్ట్ హరి, ఆసుపత్రి డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ఐదవ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి జక్కుల రాజేశ్వరిని గెలిపించాలి

- మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ఐదవ వార్డు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జక్కుల రాజేశ్వరి శ్రీనివాస్ యాదవ్ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ కోరారు. గురువారం పట్టణంలోని ఐదో వార్డులో ఇంటింటికి ప్రచారాన్ని అభ్యర్థి కార్యకర్తలు నాయకులతో కలిసి నిర్వహించి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ హాయంలోనే బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందాయని అన్నారు జక్కుల రాజేశ్వరి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు .ఆమె వెంట బిల్యా నాయక్, నాయకులు తదితరులు ఉన్నారు.



# 20వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పున్న శైలజ ఎన్నికల ప్రచారం

**దేవరకొండ నీలగిరి వార్త**

వార్డులో సమస్యలను పరిష్కరించడంతోపాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా అవసరాలను తీర్చడంలో తాను శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం వార్డులో ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించి మాట్లాడుతూ తాను ప్రజా సమస్యలపై స్పందించే గుణం కలిగిన మహిళలని తాను పాఠశాలల్లో పేద విద్యార్థులకు విద్య సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ లైన్స్ క్లబ్ ఫౌండర్ మెంబర్గా కొనసాగానని తన భర్త సైతం సుదీర్ఘంగా రాజకీయాల్లో కొనసాగారని తెలిపారు. తన హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించి తనను మున్సిపల్ చైర్మన్ గా చేయడానికి మీ సహకారం ఎంతో అవసరమని ఆమె తెలిపారు. ఆమె వెంట మాజీ కడారి సంపూర్ణ, గుర్రం విజయలక్ష్మి ,మాకం సువర్ణ, అలంపల్లి పద్మశ్రీ ,మోర శ్రీదేవి, మాకం సుమలత, సంగి రెడ్డి మంగ, మోర జయశ్రీ ,మాకం శ్రీజ, బుజ్జి ,చిట్టెమ్మ ,లక్ష్మి, చిట్టెమ్మ, సంగీత ,నాగమణి, రాధా, హేమలత, మాధవి, నీల పద్మ ,పున్న మంగమ్మ, గుర్రం నిరంజన్ శ్రీను యాదవ్, మాకం మహేష్ ,రమేష్ ,అయ్యన్న, సాయి రెడ్డి, హతిక్,



## మరికల్ గ్రామానికి చెందిన ఎండి నిరంజన్ (మెకానిక్) ని పరామర్శించి 5వేల ఆర్థిక సాయం అందజేత

గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొల్లె ఈశ్వర్

**నాగర్ కర్నూల్ ఫిబ్రవరి 06, నీలగిరి వార్త**

అచ్చంపేట్ లో ఎండి నిరంజన్ ( మెకానిక్) వెన్నెముకతో బాధపడుతూ నడవలేని స్థితిలో ఉండటం వలన వారిని ఇంటి దగ్గరికి వెళ్లి పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చిన మరికల్ గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొల్లె ఈశ్వర్ 6వ వార్డు మెంబర్ సలీంమ్ , బొల్లె ఉదయ్ కుమార్ , మడ్డి శ్రీశైలం గౌడ్ , రఫీ 5,000 వేల రూపాయలు హాస్పిటల్ ఖర్చులకు ఇవ్వడం జరిగింది.

# 25 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యాట శ్రీదేవి వెంకన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

25 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యాట శ్రీదేవి వెంకన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక 25 వ వార్డ్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలు బడుగు బలహీన వర్గాల పార్టీ అని దళితులకు గిరిజనులకు పార్టీలో పెద్దపేట వేస్తుందని అన్నారు . సూర్యాపేటలో బీసీలకు కాంగ్రెస్ పార్టీ 50% టికెట్లు ఇచ్చిందని, అలాగే ఎస్సిలకు రిజర్వేషన్లతో పాటు అదనంగా రెండు టికెట్లు ఇచ్చిందని అన్నారు. యువతకు, 50 సంవత్సరాల లోపు వయసు వారికి 80% టిక్కెట్ లు ఇచ్చామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సూర్యాపేట నియోజకవర్గంలో 6000 ఇండ్లు కట్టించామని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం గత రెండేళ్ల కాలంలో 70 వేల ఉద్యోగాలు ఇచ్చిందని వారు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్తు, పేదలకు సన్నబియ్యం వంటి పథకాలను కాంగ్రెస్ పార్టీ విజయవంతంగా అమలుచేస్తుందని వారు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే అభివృద్ధి చేసి చూపిస్తామని, బిఆర్ఎస్ కు ఇతరులకు ఓటు వేస్తే వృధా అవుతుందని వారు తెలియజేశారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి పదేళ్ల కాలంలో పేదల సంక్షేమం విస్మరించారని, పేదలకు ఇండ్లు కట్టించి ఇవ్వలేదని, ఉద్యోగాలు ఇవ్వలేదని అన్నారు. కెసిఆర్ కుడిభుజమని చెప్పుకునే









జగదీష్ రెడ్డి సూర్యాపేట కు చేసిందేమి లేదని వారు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 25వ వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉందని, యాట శ్రీదేవి వెంకన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. రెబల్ అభ్యర్థులు పోటి విరమించుకుని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య, పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, తండు శ్రీనివాసు, వార్డుకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్ధులు శివరాత్రి రవి, గుండగాని రమణ జాని లను గెలిపించాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట మున్సిపాలిటీ లో పదేళ్లపాటు బి ఆర్ ఎస్ పాలనలో పెద్దఎత్తున అవినీతి జరిగిందని , ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ కూడ అదే బాటలో పయనిస్తుందని బిజెపి రాష్ట్ర నాయకులు, మాజి ఎమ్మెల్యే సంకి నేని వెంకటేశ్వర రావు అన్నారు. శుక్రవారం నాడు స్థానిక 34 వ వార్డు, 9 వ వార్డులో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం సూర్యాపేట అభివృద్ధికి ఐదు వందల కోట్లు ఇచ్చిందని తెలియజేశారు. బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని అవినీతి లేని పాలన కావాలంటే 34 వ వార్డు బిజెపి అభ్యర్థి శివరాత్రి రవి కి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. స్థానికంగా 34 వార్డులో గతంలో పనిచేసిన రంగినేని ఉమా లక్ష్మణరావు ప్రజలకు అందుబాటులో వుంటూ ఇక్కడ అనేక సమస్యలు పరిష్కారం చేశారని కాబట్టి తిరిగి ఒక సామాన్య వ్యక్తి, శివరాత్రి రవి ని గెలిపిస్తే వార్డులో అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు. వార్డులో మంచినీటి సమస్య ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని వార్డులో వాటర్ ప్లాంట్ నిర్మాణం చేస్తామని, సిసి టివి కెమెరాలు కూడా తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. స్థానిక 9 వ వార్డులో బిజెపి అభ్యర్ది గుండగాని రమణ జాని గౌడ్ కు మద్దతుగా రాష్ట్ర నాయకులు సంకినేని వెంకటేశ్వర రావు





వార్డు లో జరిగిన ఎన్నికల ర్యాలి లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో మున్సిపల్ చైర్మన్ గా జుట్టుకొండ సత్యనారాయణ పనిచేసిన సమయంలో ఎన్టి ఆర్ నగర్ ను నిర్మాణం చేశామని, దోసపాడు వాటర్ ప్లాంట్ నిర్మాణం చేసామని, 15 ఎకరాల స్థలంలో ఇందిరమ్మ కాలని వద్ద స్టేడియం నిర్మాణం కోసం స్థలం సేకరణ చేశామని చెప్పారు. బిజెపి అభ్యర్ధులను గెలిపిస్తే మున్సి పాలిటీ అభివృద్ధి కోసం కేంద్రం నుండి నిధులు తెస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ, రంగినేని ఉమ లక్ష్మణరావు, నాయకులు పాల్గొన్నారు.

# 20 వార్డు అభివృద్ధియే తన ధ్యేయం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మున్సిపాలిటీ 20వ వార్డు అభివృద్ధియే తన ధ్యేయమని వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం వార్డులో అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్లు చిన్నమ్మలు పెద్దమ్మలను వృద్ధులను కలిసి ఓటును అభ్యర్థించారు. వార్డులోని సమస్యలను పరిష్కరించడం కోసం తాను ముందువరుసలో ఉంటానని వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి పరిచి ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని ఆమె తెలిపారు. ఆమె వెంట మాజీ కౌన్సిలర్ కడారి సంపూర్ణ ,గుర్రం విజయలక్ష్మి మాకం సువర్ణ, మోర జయశ్రీ, ఆలంపల్లి పద్మశ్రీ, మోర శ్రీదేవి సింగిరెడ్డి మంగ, మాకం సుమలత ,మాకం శ్రీజ, పున్న లలిత, సిరందాసు పద్మ, మాకం మహేష్ ,మాకం రమేష్, తదితరులు పాల్గొన్నారు.



# 20వ వార్డు అభివృద్ధికి కృషి చేస్తా

- 20 వార్డు ప్రజల ఆశీర్వాదం తోనే గెలుపు
- గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని 20వ వార్డు ఆదర్శవార్డుగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తానని కౌన్సిలర్ అభ్యర్థి పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వార్డులోని కొత్త బస్టాండ్ వద్ద గల విఘ్నేశ్వరుని స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఇంటింటికి వెళ్లి తనను గెలిపించాలని తన గెలుపుతో వార్డు సమస్యలు పరిష్కరించడంతోపాటు మున్సిపల్ చైర్మన్ గా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తనకు అవకాశం ఇచ్చాడని పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంతోపాటు వార్డు సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని చేసున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మాజీ కౌన్సిలర్ కడారి సంపూర్ణ, కడారి కిరణ్, గుర్రం విజయలక్ష్మి నిరంజన్ ,మాకం సువర్ణ మహేష్ ,మాకం సుమలత రమేష్ ,మోర శ్రీదేవి ,మోర జయశ్రీ ,ఆలంపల్లి పద్మశ్రీ, మాకం శ్రీజ , సంగిరెడ్డి మంగా , బుజ్జి, చిట్టెమ్మ ,లక్ష్మి, సుమలత ,నాగమణి ,సంగీత, నాగమణి ముత్యాల సాయి రెడ్డి, ముత్యాల సంగీత, మాధవి, రాధా ,హేమలత, నీల పద్మ ,పున్న మంగమ్మ, అయ్యన్న తదితరులు ఉన్నారు.



# మున్సిపాలిటీలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు

**దేవరకొండ నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు మరియు జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు, దేవరకొండ మున్సిపాలిటీ పరిధిలో జరుగనున్న 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు 2026 సందర్భంలో పోస్టల్ బ్యాలెట్ వర్గానికి చెందిన అర్హులైన ఓటర్ల కోసం దేవరకొండ మున్సిపాలిటీ కార్యాలయంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ శుక్రవారం ఏర్పాటు చేశారు.పోస్టల్ బ్యాలెట్ లో నమోదు చేసుకునేవారుఈనెల 7 ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు తిరిగి ఈనెల8 ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు ఉంటుందని తెలిపారు.పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం, అధికారుల పర్యవేక్షణలో నిర్వహించబడుతుంది. శాంతి భద్రతల దృష్ట్యా తగిన పోలీస్ బందోబస్తు కూడా ఏర్పాటు చేయబడింది. అదేవిధంగా, ఈ పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ నిర్వహణ విషయమై అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు మరియు పోటీ చేస్తున్న అభ్యర్థులకు ముందస్తుగా సమాచారం అందించబడినది.ఇంకా, మున్సిపల్ ఎన్నికల విధుల్లో నియమితులైన పోలింగ్ సిబ్బంది, జోనల్ అధికారులు మరియు ఇతర ఎన్నికల డ్యూటీలో ఉన్న సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఈ పోస్టల్ బ్యాలెట్ సదుపాయాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవలసిందిగా కోరడమైనది.పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ పూర్తయిన అనంతరం, బ్యాలెట్ బాక్స్‌ను నిబంధనల ప్రకారం సీలు చేసి, జిల్లా ఎన్నికల అధికారి గారి ఆదేశాల మేరకు భద్రపరచుటకు అవసరమైన చర్యలు తీసుకోబడును.

## శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి శివాలయంలో ఘనంగా ద్వాదశ జ్యోతిర్లింగాల అభిషేకం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని నందీశ్వర్ నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయంలో 24 వ, ద్వాదశ జ్యోతిర్లింగాల అభిషేక మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 4 - 30 నిమిషాలకు సుప్రభాతం 5 గంటలకు నిత్య పూజ నిర్వహించి 8 30 నిమిషాలకు దేవరకొండ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం నుండి విశిష్ట నదుల నుండి తెచ్చిన జలములు, పంచామృతము, పండ్లు రసములు, మేళ తాళములతో ఊరేగింపుగా ఆలయ కమిటీకి శివదీక్ష సేవా సమితి , గీతా సత్సంగ సమితి, శివ స్వాముల చే దేవాలయానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జరిగిన అభిషేక కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళా భక్తులు పాల్గొనగా శివమాల ధారణ చేసిన భక్తులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బిక్కుమాండ్ల బాల నరసింహ, అధ్యక్షులు పానుగంటి మల్లయ్య , ప్రధాన కార్యదర్శి శీల వెంకన్న, కోశాధికారి సముద్రాల నరహరి, దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ,దాతలు కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.



# పక్కా గెలుపు మాదే ప్రజల సహకారం మాకుంది

## నల్తూరు 6వ వార్డులో స్వతంత్ర అభ్యర్థి నక్కిర్తి విష్ణువర్ధన్ ఇంటింటి ప్రచారం

**జిన్నారం / నీలగిరి వార్త**

సంగారెడ్డి, ఫిబ్రవరి 6: జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని నల్తూరు 6వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న నక్కిర్తి విష్ణువర్ధన్ ఎన్నికల ప్రచారంలో భారీ ఆదరణ సాధిస్తున్నారు. ఇంటింటి ప్రచారం ద్వారా ప్రజల మధ్యకు తిరిగి వారి సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ, వారి మనసులను ఆకర్షిస్తున్నారు. ప్రతి ఇంటి ముందు ఆగి, ప్రజలతో మాట్లాడుతూ, వారి ఆకాంక్షలు, ఇబ్బందులు విని విశేష స్పందన పొందుతున్నారు.ప్రచార సమావేశాల్లో మాట్లాడిన నక్కిర్తి విష్ణువర్ధన్, “తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండి వార్డు అభివృద్ధికి తన జీవితాంతం కృషి చేస్తాను“ అని హామీ ఇచ్చారు. తాగునీరు సరఫరా, డ్రైనేజీ వ్యవస్థలు, రోడ్ల మరమ్మత్తు, పారిశుధ్య సేవలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి తన ప్రధాన లక్ష్యాలని స్పష్టం చేశారు. “ప్రస్తుతం వార్డులో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించి, ప్రజలు సంతోషంగా జీవించేలా చేస్తాను“ అని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు.ప్రజల నుంచి లభిస్తున్న భారీ ఆదరణతో తన గెలుపు పక్కా అని ధీమా వ్యక్తం చేసిన విష్ణువర్ధన్, “4వ నంబర్ గ్యాస్ సిలిండర్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి“ అని వార్డు ప్రజలను కోరారు. ఈ ఎన్నికల్లో ప్రజల సహకారంతో విజయం సాధిస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రచారంలో పాల్గొన్న ప్రజలు కూడా “విష్ణువర్ధన్ గెలవాలి, మా సమస్యలు పరిష్కరిస్తారు“ అంటూ మద్దతు తెలిపారు.



# కోటి రూపాయల పరిహారం ఇస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా

## సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు సంచలన సవాల్

**పటాన్ చెరు/ నీలగిరి వార్త**

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు, ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రచారం పటాన్‌చెరు నియోజకవర్గంలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. సిగాచి పరిశ్రమ అగ్ని ప్రమాదంలో 54 మంది కార్మికుల మృతి చెందినా, మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఇప్పటివరకు పరిహారం ఇవ్వలేదని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి బహిరంగంగా కోటి రూపాయల పరిహారం ప్రకటించినా, ఆ మాట నిలబెట్టుకోలేదని విమర్శించారు.

**సవాల్ వివరాలు**

కోటి రూపాయల పరిహారం ప్రభుత్వం చెల్లిస్తే తాను సిద్దిపేట ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని హరీశ్ రావు స్పష్ట సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేయకపోవడం, వృద్ధాప్య పింఛన్లు సక్రమంగా ఇవ్వకపోవడం, తాగునీరు, విద్యుత్ సమస్యలు పెరగడం మొదలైన వైఫల్యాలను ఎండగట్టారు. కేసీఆర్ పాలనలో లేని ఇబ్బందులు రేవంత్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్నారని, కరోనా కాలంలో బీఆర్ఎస్ ప్రజలను కాపాడినా కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ఆపేసిందని మండిపడ్డారు.

**ఎన్నికల పిలుపు**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలను ఓడించి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు హరీశ్ రావు పిలుపునిచ్చారు. అభివృద్ధి, సంక్షేమం చేసిన బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని కోరారు.



# అబద్ధానికి అభివృద్ధికి జరుగుతున్న యుద్ధం

## 16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఊరీ హరికృష్ణ

## 16వ వార్డులో అత్యధిక మెజార్టీతో టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరాలి

**కొల్లాపూర్ నియోజక వర్గం నీలగిరి వార్త**

కొల్లాపూర్ మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ 16వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఊరి హరికృష్ణ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గడప గడప ప్రచారం నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. మీ వార్డులో ఎన్నో ఏండ్ల నుంచి ఉన్న సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్ లు నిర్మించలేని నాయకులు నిన్న వచ్చి సైకిల్ తొక్కాలి ఆరోగ్యంగా ఉండాలి అన్నారు తప్ప మీ కాలువలను మీ రోడ్లను పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ కాంగ్రెస్ నాయకులు ఓట్ల రోజు డ్రామలు ఓట్ల తరువాత మీ కంటికి కూడా కనపడరు అని ప్రజలకు తెలియజేశారు. 75 లక్షలతో 16వ వార్డులో సీసీ రోడ్లు డ్రైనేజీలు నిర్మించి ఎన్నో ఏండ్ల మీ సమస్యలకు పరిష్కారం చూపాను. మీ ఇంటి బిడ్డగా ఎప్పుడూ మీకు అందుబాటులో ఉండే ఊరి హరికృష్ణ ను ఆశీర్వదించి అత్యధిక ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వార్డు సభ్యులకు తెలియజేశారు. మీ మధ్యనే పెరిగాడు మీ ఇంటి బిడ్డగా ఆశీర్వదించండి. ఓట్ల రోజు వచ్చి మాయ మాటలు చెప్పే వారికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ సందర్భంగా వారితోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సూరారంలో మద్యం నిషేధం గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం

## - ప్రజలందరూ సహకరించాలి

**నీలగిరి వార్త చిన్న శంకరంపేట ఫిబ్రవరి 6 శుక్రవారం**

మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల పరిధిలోని సూరారం గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామసభ శుక్రవారం నిర్వహించారు. గ్రామ సభలో గ్రామంలో మద్యం నిషేధంపై గ్రామ సర్పంచ్ చిలుక నాగరాజు గ్రామ ప్రజల అందరి అధ్యక్షతన పాలకవర్గం తీర్మానం చేశారు. గ్రామంలో త్రాగునీటి సమస్య, విద్యుత్ దీపాలు, మురికి కాల్వలు, పరిశు భ్రత పనులు నిర్వాణకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సమావేశంలో మద్యం నిషేధంపై ఏకగ్రీవ తీర్మానం చేసి గ్రామంలో ఎవరైనా బెల్ట్ షాపులో ద్వారా మద్యం అమ్మితే జరిమానా విధిస్తామని తెలిపారు. గ్రామాభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని సర్పంచ్ చిలుక నాగరాజు, ఉపసర్పంచ్ రావణ బోయిన మల్లేశం, కార్యదర్శి నాంపల్లి, ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు పాలకవర్గ సభ్యులు గ్రామ పెద్దలు యూత్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఆత్మరక్షణకు ‘కరాటే’ అస్త్రం

**గార్ల: ఫిబ్రవరి 6 నీలగిరి వార్త**

ప్రస్తుత సమాజంలో బాలికలు తమ రక్షణ కోసం ఇతరులపై ఆధారపడకుండా ఉండాలంటే కరాటే నేర్చుకోవడం ఎంతో అవసరమని డోర్నకల్ రైల్వే సీనియర్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్ కుమార్ అన్నారు. శుక్రవారం కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో కరాటే శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శారీరక దృఢత్వం ఉంటేనే మానసిక ప్రశాంతత, మేధోశక్తి లభిస్తాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ రన్నింగ్, వ్యాయామం, మార్షల్ ఆర్ట్సును దైనందిన జీవితంలో భాగం చేసుకోవాలని సూచించారు. ఆపద సమయాల్లో ధైర్యంగా ఎదురుదాడి చేసేలా బాలికలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఉషారాణి డాక్టర్ సునీల్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునిలు విజయ స్వప్న పిఈటి గంగ కరాటే మాస్టర్ ప్రశాంత్ పాల్గొన్నారు.





# గెలుపే లక్ష్యంగా ముందడుగు కల్వకుర్తి మున్సిపల్ ఎన్నికలో కల్వకుర్తి గడ్డపై ఎగిరేది బి ఆర్ ఎస్ జెండానే!

## - కల్వకుర్తిలో బీఆర్ఎస్ దూకుడు..17,18 వార్డుల్లో విస్తృత స్థాయి ప్రచారం....

## - గోలి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్..

**కల్వకుర్తి ఫిబ్రవరి 06 నీలగిరి వార్త**

కల్వకుర్తి అంటే పోరాట చరిత్రడ కల్వకుర్తి అంటే ఆత్మగౌరవ స్వరండఅలాంటి కల్వకుర్తి గడ్డపై మళ్లీ అభివృద్ధి పతాకాన్ని ఎగురవేయబోతున్న పార్టీ భారత రాష్ట్ర సమితి మాత్రమే!మాటలతో కాదు పనితో పాలన చేసిన పార్టీ.హామీలతో కాదు అమలుతో నమ్మకం సంపాదించిన పార్టీ 17,18వార్డు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు అబెద్ ఖాన్,షాహినా సుల్తాన,కి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన గోలి శ్రీనివాస్ రెడ్డి రోడ్లు, డ్రైనేజీ,తాగునీరు, పారిశుధ్యం నుంచి పట్టణ అభివృద్ధి వరకు కల్వకుర్తిలో కనిపిస్తున్న ప్రతి మార్పు వెనుక బిఆర్ఎస్ ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది.ఈ ఎన్నికల్లో ప్రజల పక్షాన నిలబడి, అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న నాయకుడు “గోలి శ్రీనివాస్ రెడ్డి ప్రజల మధ్య తిరిగే నాయకుడు ప్రజల సమస్యలపై పోరాడే నాయకుడుడ గెలుపు కోసం కాదు కల్వకుర్తి భవిష్యత్తు కోసం పనిచేసే నాయకుడు! ఇతరులు మాటల మాయలో మునిగితే, మాత్రం పనుల బాటలో దూసుకెళ్తుంది!ఇతరులకు అవకాశం ఇచ్చాం ఫలితం చూశాండఇప్పుడు మళ్లీ అభివృద్ధికి ఓటు వేయాల్సిన సమయం వచ్చింది! ఈసారి కల్వకుర్తిలో ఒకటే నినాదం బిఅర్ఎస్ జెండాడ ప్రజల అజెండా! గెలుపు ఖాయండ విజయం నిశ్చయండ కల్వకుర్తిలో బిఆర్ఎస్ దే అధికారం!ప్రచారంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీకి తమ మద్దతు ప్రకటించారు.ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని పార్టీ నాయకులు తెలిపారు.



# విజయం వైపు అడుగులు వేస్తున్న దూసుకుపోతున్న

## 10 వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి బోరెల్లి మహేష్

**కొల్లాపూర్ నియోజక వర్గం నీలగిరి వార్త**

కొల్లాపూర్ మున్సిపల్ ఎన్నికల పురస్కరించుకొని 10వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎన్నికల ప్రచారంలో భాగంగా గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని, కాంగ్రెస్ అభ్యర్థి బోరెల్లి మహేష్ ప్రజలను కోరారు. రెండేళ్ల కాలంలోనే పట్టణంలో చాలా అభివృద్ధి జరిగిందని సిసి రోడ్లు డ్రైనేజీలు నిర్మించామన్నారు. పేదలు మధ్య తరగతి బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి పేద కుటుంబాలకు రేషన్ కార్డులు అందజేసి ప్రతి వ్యక్తికి ఆరు కేజీల చొప్పున ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తుందని తెలిపారు. అలాగే రెండు వందల యూనిట్లు లోపు వినియోగించే పేద బలహీన కుటుంబాలకు ఉచిత విద్యుత్ సరఫరా అందజేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని తెలిపారు. అలాగే 10వ వార్డును సుందరంగా తీర్చిదిద్దుతానని ఈ ఒక్క అవకాశం కల్పిస్తే అభివృద్ధి అంటే ఏమిటో చూపెడతానని స్పష్టం చేశారు. 10వ వార్డ్ అభ్యర్థిగా చేతి గుర్తుకు ఓటు వేస్తే వార్డు ప్రజలకు జీవితాంతం సేవ చేసే రుణం తీర్చుకుంటానని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు అభ్యర్థి బోరెల్లి మహేష్, బోరెల్లి సంగెం సీనియర్ నాయకులు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాల తనిఖీ చేసిన ఏటీడిఓ భాస్కర్ రావు

**బయ్యారం,నీలగిరి వార్త ఫిబ్రవరి 6.**

బయ్యారం మండలం ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలను ఏటీడిఓ అకస్మికంగా తనిఖీ చేశారు.ఆశ్రమ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఏటీడిఓ భాస్కర్ రావు అన్నారు.పాఠశాలలో రిజిస్టర్లు,తరగతి గదులు,భోజనంలో నాణ్యత,పరిసరాలను పరిశీలించారు.విద్యార్థులతో మాట్లాడారు.ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్య అందించాలన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించి,ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.పదో తరగతి విద్యార్థులకు వంద శాతం ఉత్తీర్ణత పొందే విదంగా చూడాలని ఉపాధ్యాయులకి ఆదేశించారు.రోజు వారిగా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలిస్తూ,ప్రతి విద్యార్థికి చదవడం,రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు శోభన్ బాబు, వార్డెన్ లాలయ్య, పీడీ వాలు టీచింగ్ స్టాఫ్ సంబంధిత అధికారులు ఉన్నారు.



# నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి ప్రజా ప్రభుత్వానికి సహకరించాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. నగరంలోని శివనగర్ ఇసుక అడ్డా వద్ద గల జంక్షన్ లో విన్ లైఫ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ శుక్రవారం మంత్రి కొండా సురేఖ ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా ప్రారంభించి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్యం కోసం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైద్యం కోసం అధిక నిధులు కేటాయిస్తూ పేద ప్రజలకు భరోసా కల్పిస్తున్నారని అన్నారు. నగరంలోని ప్రైవేట్ హాస్పిటల్స్ అనవసర ఫీజులు పేరిట ప్రజలను ఇబ్బందులకు గురి చేయకుండా సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎం పి డా. కడియం కావ్య, ఎం ఎల్ సి బస్వరాజు సారయ్య,మేయర్ గుండు సుధారాణి స్థానిక కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి,డి ఎం హెచ్ ఓడా. డి. సాంబశివరావు,హాస్పిటల్ డాక్టర్లా గన్ను విజయ్ కుమారఎం ఎస్. ఆర్థోపెడిక్ సర్జన్,డా ఎన్ ఎస్, రామరాజు జనరల్ మెడిసిన్,డా ఘటిక రంజిత్ కుమార్ జనరల్ సర్జన్,డా వి సాంబరాజు ఎం డి చర్మ వైద్య నిపుణులు,డా బందెల రాజు అనస్థీషియా, డా కె. నివేదిత ఎం ఎస్ గైనకాలజిస్ట్,డా ఈ. ప్రదీప్ ఆర్ ఎం వో,డా ఎ. రమేష్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్,గన్ను సంపత్, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# గుర్రం రామయ్య భౌతిక కాయానికి నివాళులర్పించిన సింగిల్ విండో చైర్మన్

**బయ్యారం, నీలగిరి వార్త , ఫిబ్రవరి 6.**

బయ్యారం మండల కేంద్రం కాకతీయ నగర్ కు చెందిన గుర్రం రామయ్య అనారోగ్యంతో గురువారం మరణించారు.విషయం తెలుసుకున్న బయ్యారం సోసైటీ మాజీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.వారి ఇంటికి వెళ్లి భౌతికకాయానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు కుంజ విజయ,తమ్మిశెట్టి వెంకటపతి,వజ్జ సమతా,పోతుగంటి సుమన్,నాశ బోయిన గణేష్,కొల్లా హరినాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు.



# 4వ వార్డ్ ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న

4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పేపర్ ఖాదర్ బాషా

4వ వార్డులోని ప్రజలు కన్న కొడుకు వలె ఆశీర్వదిస్తున్నారు

**కొల్లాపూర్ నియోజక వర్గం నీలగిరి వార్త**

కొల్లాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా టిఆర్ఎస్ పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి బలపరిచిన 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పేపర్ ఖాదర్ పాషా. 4వ వార్డులోని ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి అశేష స్పందన వస్తు ప్రజలు ఆదరిస్తూ ఆశీర్వదిస్తూ అత్యధిక మెజార్టీతో ఓట్లు వేసి గెలిపిస్తామని హామీ ఇస్తున్న ఓటర్లుతో మమేకమై దూసుకుపోతున్న అభ్యర్థి ఖాదర్ పాషా. టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి ఇచ్చిన సంక్షేమ పథకాలను 4వ వార్డు ప్రజలకు వివరిస్తూ విజయం వైపు ముందుకు దూసుకుపోతున్న పేపర్ ఖాదర్ పాషా. టిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు ఇంటింటికి వెళ్లి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పేపర్ ఖాదర్ బాషా, 4వ వార్డు ఇంచార్జ్ మాజీ సర్పంచ్ ఖాజా, షాబుద్దీన్, వార్డులోని టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మహిళలు యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





# వైద్య ఆరోగ్య శాఖలో ఫార్మసీ అధికారుల పాత్ర అత్యంత కీలకం

- వరంగల్ డీఎంహెచ్‌వో డా. బి. సాంబశివరావు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వైద్య ఆరోగ్య శాఖలో ఫార్మసీ అధికారులు అత్యంత కీలకమైన భూమిక పోషిస్తున్నారని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్‌వో) డా. బి. సాంబశివరావు అన్నారు.వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం హన్మకొండ, వరంగల్ జిల్లాల ఫార్మసీ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ సమావేశంలో వరంగల్, హన్మకొండ జిల్లాలకు చెందిన ఫార్మసీ అధికారులు తమ విధి నిర్వహణలో ఎదుర్కొంటున్న పలు సమస్యలను డీఎంహెచ్‌వో దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా జిల్లా వ్యాక్సిన్ స్టోర్లలో ఫార్మసీ అధికారికి డిప్యూటేషన్ ఇవ్వాలని, అత్యవసర సమయాల్లో సి.ఎం.ఎస్. నుండి మందుల రవాణా కోసం సంవత్సరానికి రూ.15 వేల ట్రాన్స్‌పోర్ట్ ఖర్చులు మంజూరు చేయాలని కోరారు.
అలాగే ఫార్మసీ అధికారులపై అధిక పని భారం ఉండటంతో ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో కనీసం ముగ్గురు ఫార్మసీ అధికారులను నియమించేందుకు రాష్ట్ర అధికారులకు సిఫార్సు చేస్తూ అధికారిక లేఖ పంపించాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయాలపై స్పందించిన డీఎంహెచ్‌వో డా. సాంబశివరావు , ఫార్మసీ అధికారులు వైద్య ఆరోగ్య శాఖలో అతి ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని, వారి సేవలు వెలకట్టలేనివని ప్రశంసించారు. ఫార్మసీ అధికారుల సమస్యలను పరిష్కరించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తామని, అదనపు ఫార్మసీ అధికారుల పోస్టుల మంజూరుకు సంబంధించి రాష్ట్ర అధికారులకు లేఖలు పంపిస్తామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో తెలంగాణ




గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సుదర్శన్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ, ఫార్మసీ అధికారుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర అధికారులు, మంత్రులతో నిరంతరం చర్చలు జరుపుతూ అనేక రిప్రజెంటేషన్లు అందజేశామని తెలిపారు. ఫార్మసీ అధికారులకు బంగారు భవిష్యత్ అందించడమే లక్ష్యంగా అహర్నిశలు కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు నార్ల వేణు, హన్మకొండ జిల్లా కార్యదర్శి సతీష్, అసోసియేషన్ నాయకులు సంతోష్, నాగేందర్, వెంకన్న, విజయ, సునీత, విజయలక్ష్మి, శ్రీదేవి, సృజన తదితరులతో పాటు వరంగల్, హన్మకొండ జిల్లాలకు చెందిన సుమారు 50 మంది ఫార్మసీ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ గోవిందరాజుల స్వామి దేవాలయములో జరుగుతున్న వరుస సంఘటనల పై

- దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖని కలసి
- వినతి పత్రం ఇచ్చిన శ్రీ గోవిందరాజస్వామి దేవాలయం అర్చకులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హన్మకొండ రాంనగర్ యందు దేవాదాయ ధర్మాదాయ శాఖ మాత్యులు గౌరవ నీయులు శ్రీమతి కొండ సురేఖ నివాసంలో కలిసి వినతి పత్రం సమర్పించిన శ్రీ గోవిందరాజ స్వామి దేవస్థానం పాలకవర్గ ఎక్స్ అఫీషియల్ సభ్యులు శ్రీ వరయోగుల లక్ష్మణస్వామి మరియు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ వరయోగుల శ్రీనివాస స్వామి ఆలయ అర్చకులు వర యోగుల మురళీకృష్ణ స్వామి. ప్రసాద్ స్వామి.మా గోవిందరాజస్వామి దేవాలయం నందు స్థానిక 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ చింతాకుల సునీల్ అర్చకుల మధ్య విభేదాలు సృష్టిస్తూ కొంతమంది ఆలయమునకు సంబంధం లేని అర్చకులను స్థానికులతో మహిళా లీడర్లతో గోవిందాద్రి సేవాదళ్ పేరా ఒక అనధికార ట్రస్టును ఏర్పాటు చేసి శ్రీ గోవిందరాజస్వామి దేవస్థానం నందు గోశాల పేరా పెద్ద ఎత్తున చందాలు వసూలు చేస్తూ దేవాదాయ శాఖ అధికారుల నుండి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా గోవిందరాజుల గుట్ట వద్ద గోవులను తీసుకువచ్చి గోషాలను ఏర్పాటు చేయడం జరిగినది. గోవిందాద్రి సేవాదళ్ పేరా కొంతమంది సభ్యులు మా పూజా కార్యక్రమాల విధివిధానాలపై ప్రశ్నిస్తూ. అభిషేకాలు. నివేదనలు సరిగా పెట్టడం లేదు అంటూ మమ్ములను మానసికముగా ఇబ్బందికి గురి చేస్తున్నారు మేము గత 30 సంవత్సరముల నుండి దేవాదాయ శాఖ ద్వారా ఎటువంటి జీతాలు పొందకుండా భక్తులు ఇచ్చే సంభావనల ద్వారా మా నిరుపేద కుటుంబాలను పోషించుకుంటున్నాము. మా గోవిందరాజస్వామి దేవాలయం నందు చింతాకుల అనిల్ కుమార్. సునీల్ గారు రాజకీయ జోక్యం చేసుకుంటూ మమ్ములను మానసికముగా మరియు శారీరకముగా ఇబ్బందులకు గురి చేస్తూ. వారి అనుచరుల ద్వారా మమ్ములను చంపుతామంటూ బెదిరింపులకు గురి చేస్తున్నారు.అనధికార ట్రస్ట్ అయినా గోవిందాద్రి సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు అడిగే రంజిత్ కుమార్ దేవాలయ తాత్కాలిక అర్చకులు వరయోగుల అరుణ్ కుమార్ స్వామి ముందు పెట్టి వారి



ద్వారా గోవిందాద్రి గిరి ప్రదక్షిణ గ్రూపును సృష్టించి దాని ద్వారా మేము ఇది చేస్తున్నాం అది చేస్తున్నాము అని లేనివి ఉన్నట్టుగా గ్రూప్ లోని సభ్యులను మభ్యపెడుతూ శ్రీ గోవిందరాజ స్వామి భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్న గోవిందాద్రి సేవాదళ్ అనే అనధికార ట్రస్ట్ పై దేవాదాయ శాఖ అధికారుల ద్వారా న్యాయ విచారణ చేయవలసినదిగా తెలియజేస్తూ వారిపై చట్టరీత్యా చర్య తీసుకోవలసినదిగా వినతి పత్రము ద్వారా తెలియజేయడం జరిగినది మేము ఇచ్చిన వినతి పత్రాన్ని స్వీకరించిన మంత్రి కొండ సురేఖ స్పందిస్తూ మేము ఇచ్చిన వినతి పత్రమును పూర్తిగా చదివి వెంటనే దేవాదాయ శాఖ డిసి రామాల సునీత గారిని ఫోన్ ద్వారా ఆదేశిస్తూ శ్రీ గోవింద రాజస్వామి దేవాలయంలో అక్రమంగా వసూలు చేస్తున్న నిధులపై మరియు గోవిందాద్రి సేవాదళ్ అనే అనధికార ట్రస్ట్ పై పూర్తి న్యాయ విచారణ జరిపించి అనుమతులు లేకుండా ఏర్పాటుచేసిన గోశాలపై విచారణ చేసి వారిపై క్రిమినల్ చర్య పై పోలీసు అధికారులకు సిఫారస్ చేయవలసిందిగా డిసి రామల సునీతని ఫోన్ ద్వారా ఆదేశించడం జరిగినది తరువాత శ్రీ గోవిందరాజ స్వామి ఆలయ అర్చకులు స్వామివారి శేష వస్త్రముతో ఘనంగా సన్మానించి వేద ఆశీర్వచనం చేయడం జరిగినది.

# నర్సంపేట మున్సిపల్ ఎన్నికల సందర్భంగా

- పిఓలు ఏపీఓల శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన
- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నర్సంపేట జెడ్పి సెకండరీ స్కూల్ (గాలూ) లో మునిసిపల్ ఎన్నికల సందర్భంగా శుక్రవారం పీఓలు, ఏపీఓలకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరయ్యారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ప్రతి అధికారి బాధ్యతతో, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలింగ్ నిర్వహణలో పారదర్శకత, సమర్థత ఎంతో కీలకమని, చిన్న పొరపాటు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. శిక్షణ అనంతరం నర్సంపేట మునిసిపల్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణకు వినియోగించే ఎన్నికల సామగ్రిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బ్యాలెట్ బాక్సులు, సీల్స్, బ్యాలెట్ పేపర్లు, రిజిస్టర్లు తదితర సామగ్రి సరైన సంఖ్యలో, సురక్షితంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా మునిసిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని కూడా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు అందించాలని, ప్రక్రియ నిబంధనల ప్రకారం, సమర్థంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి అధికారి




పూర్తిస్థాయి అవగాహనతో పనిచేయాలని, ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్న పీఎం శ్రీ జెడ్పి సెకండరీ స్కూల్ (గాలూ) పరిసరాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా లేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రాధానోపాధ్యులు తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టి పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, మునిసిపల్ కమిషనర్ భాస్కర్, తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి, ఎన్నికల అధికారులు, మునిసిపల్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, పీఓలు, ఏపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా, శిశు సంక్షేమానికి శుక్రవారం సభ

- ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోండి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ నీలగిరి వార్త**



మహిళలు, పిల్లల సంక్షేమానికి, అభివృద్ధికి శుక్రవారం సభ ఎంతగానో దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రామడుగు మండలం తిరుమలపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ సభకు హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ మహిళలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే వారి కుటుంబం అభివృద్ధి చెందుతుందని అన్నారు. మహిళల సంక్షేమానికి ఆరోగ్య మహిళ కార్యక్రమం ప్రవేశపెట్టి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అన్ని సర్కారు ఆసుపత్రిలో నిర్వహించే ఆరోగ్య మహిళ ద్వారా ముందస్తుగా వ్యాధులను గుర్తించి నయం చేయించుకోవచ్చని అన్నారు. శుక్రవారం సభలోను మహిళలు వైద్య పరీక్షలు చేయించుకుని ఉచితంగా మందులు పొందవచ్చని సూచించారు. శుక్రవారం సభ ద్వారా మహిళల ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, శిశువుల సంరక్షణ, పిల్లల సంపూర్ణ ఎదుగుదలకు పోషకాహారం, వైద్య న్యాయ సలహాలు వంటివి వివరిస్తున్నామని అన్నారు. బీపీ, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రైవేట్ లో డబ్బు వృధా చేసుకోవద్దని సూచించారు. అవసరమైన వారికి వైద్య సిబ్బంది ఇంటికి సైతం మాత్రలు తెచ్చి ఇస్తారని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలను చేర్పించడం ద్వారా చదువుతోపాటు పోషణ పై దృష్టి సారిస్తారని అన్నారు. లోప పోషణను నివారించేందుకు అంగన్వాడీలో అన్ని చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీలకు నాలుగుసార్లు ఏ.ఎన్.సి పరీక్షలు, ఖరీదైన టీపా స్కానింగ్ వంటివి ఉచితంగా చేసి మందులు అందజేస్తారని తెలిపారు. గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రి సేవలు వినియోగించుకోవాలని కోరారు. తిరుమలాపూర్ గ్రామంలో ప్రభుత్వ వైద్య సేవలను ఎక్కువ శాతం మంది వినియోగించుకోవడం మంచి విషయమని తెలిపారు.

# మహా శివరాత్రి జాతర సందర్భంగా పటిష్ట భద్రత ఏర్పాట్లు:

- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఫిబ్రవరి 14, 15, 16 తేదీల్లో నిర్వహించనున్న మహా శివరాత్రి జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ తరువున పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భీమేశ్వరస్వామి ఆలయంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన ఎంట్రీఎగ్జిట్ మార్గాలు, క్యూలైన్లు మరియు ఆలయ ప్రాంగణంలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జనరల్, వీఐపీ, వీవీఐపీ పార్కింగ్ ప్రదేశాల్లో ట్రాఫిక్ నియంత్రణ చర్యలను పకడ్బందీగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రశాంత వాతావరణంలో దర్శనం జరిగేలా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పోలీస్ అధికారులకు సూచించారు పట్టణంలోని ప్రధాన మార్గాల్లో రూట్ మ్యాప్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి భక్తులకు సులభంగా దర్శనం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు లక్షలాది మంది భక్తులు తరలిరానున్న నేపథ్యంలో రహదారులు, పార్కింగ్ సదుపాయాలు,క్యూలైన్ క్రమబద్ధీ కరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, అదనపు ఎస్పీ చంద్రయ్య, సీఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్.ఐ రాజు, ఆలయ ఈఈ రాజేష్, డీఈ మైపాల్ రెడ్డి, ఏఈ రామకృష్ణారావు, ఆలయ ఇన్‌స్పెక్టర్ ఎడ్ల శివసాయి తదితర అధికారులు పాల్గొన్నారు.



# అజీజ్ ఉర్ రెహమాన్ (బాబు)ను కలిసిన ఎమ్మెల్యే మదన్ మోహన్

నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు న్యూ ఆబాది 3వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త, సీనియర్ నేత అజీజ్ ఉర్ రెహమాన్ (బాబు) ఇంటికి వెళ్లి ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.గత కొంతకాలంగా రాజకీయాలకు దూరంగా ఉంటున్న బాబును పరామర్శించిన ఎమ్మెల్యే.. 3వ వార్డు అభ్యర్థి రఫిక్ గెలుపుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రఫిక్, షరీఫ్, ముజ్జు, అజర్, పర్వీజ్, రెహమాన్ మరియు స్థానిక యువకులు పాల్గొన్నారు.



# వార్డు అభివృద్ధికై రాపల్లి శ్రీధర్ ను గెలిపించండి

- పతి కోసం సతీమణి విజ్ఞప్తి!
- మా ఆయనను గెలిపించి మీ సేవ చేసుకునే భాగ్యం కల్పించండి
-24వ వార్డులో మాజీ కౌన్సిలర్ రాపల్లి లావణ్య ప్రచారం..

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పట్టణంలోని 24వ వార్డులో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. శుక్రవారం బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి రాపల్లి శ్రీధర్ గెలుపును కాంక్షిస్తూ ఆయన భార్య, మాజీ కౌన్సిలర్ రాపల్లి లావణ్య వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ మహిళా ఓటర్లను కలిసి కమలం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో భాగంగా లావణ్య ప్రతి ఇంటి గడపను తడుతూ మహిళలకు ఆత్మీయంగా తిలకం దిద్దారు. వార్డు అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరిస్తూ, స్థానికంగా అందుబాటులో ఉండి సేవ చేసే గుణం ఉన్న రాపల్లి శ్రీధర్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.గతంలో కౌన్సిలర్‌గా తాము చేసిన అభివృద్ధి పనులను గుర్తు చేస్తూనే, రాబోయే రోజుల్లో వార్డును మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతామని ఓటర్లకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు, మహిళా కార్యకర్తలు బీజేపీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రచారానికి వార్డు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.



# అనంతపల్లి గ్రామ సర్పంచ్ చిలుక బాబు ను సన్మానించిన వంగపల్లి అంజయ్య స్వామి

- శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం ఫోటో అమ్మవారి వారి ప్రసాదం అందజేత
- వేములవాడ భీమన్న దర్శనం ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆంజనేయస్వామి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వర స్వామి వారి ప్రసాదం మరియు ఫోటో అనంతపల్లి సర్పంచ్ చిలుక బాబు మరియు తెలంగాణ కిరణం చీఫ్ ఎడిటర్ నాలం శశిధర్ నీలగిరి వార్త వేములవాడ స్టాఫ్ రిపోర్టర్ చిలుక దేవదాసు కు అందజేసి ఘనంగా సన్మానించిన ఆధ్యాతిక వేత్త, వాసవి ఉపాసకులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ గౌరీ రేణుకా బసవలింగేశ్వర స్వామి ఆలయ 29 వ వార్షికోత్సవం, మరియు అన్నపూర్ణ అన్నసత్రం 30వ వార్షికోత్సవం వేడుకలు, శివపార్వతుల కళ్యాణం, రేణుక జమదగ్ని కళ్యాణం, వాసవి మాతకు కుంకుమార్చన, రుద్ర యాగం, ఘనంగా జరిగినది పెట్టి ప్రసాదం అక్షతలు అమ్మవారి ఫోటో అందజేయడం జరిగింది.



# మంత్రి పదవిపై ఉన్న ధ్యాస అభివృద్ధిపై లేదు

మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి

నీలగిరి వార్త చండూరు మండలం ఫిబ్రవరి 6

ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవిపై ఉన్న ధ్యాస నియోజకవర్గ అభివృద్ధిపై లేదని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేటలో 4, 5 వార్డుల్లో ప్రచారం చేసి మాట్లాడారు. 'మంత్రి మంత్రి అంటున్నాడు తప్పా ఒక అభివృద్ధి పనీ చేయలేదు.' అని విమర్శించారు.తాము అధికారంలో ఉన్నపుడు చేసిన అభివృద్ధిపనులే ఇంకా పూర్తి చేయలేదని విమర్శించారు.పుర భవనం, సమీకృత మార్కెట్ భవనం ఇంకా పూర్తిచేయలేదన్నారు. దోభి ఘాట్, ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను మొదలు పెట్టలేదని విమర్శించారు.అభివృద్ధి చేసే వారినే గెలిపించాలని ప్రజలను కోరారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే వ్యక్తులను గెలిపించుకోవాలని, కొండ్రెడ్డి మధు ఎల్లవేళల మీకు అందుబాటులో ఉంటాడని తెలిపారు.ఇరిగి వెంకటమ్మ రామన్న ప్రజల్లో ఉంటాడని అందుకే కారు గుర్తుకు ఓటు వేసి వారిని గెలిపించుకోవాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల బొమ్మరబోయిన వెంకన్న,సతీష్ ,ఇరిగి రామకృష్ణ,పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేటీఆర్ రోడ్ షో కు భారీగా తరలిన 21 వ వార్డ్ ప్రజలు

- 21 వ వార్డ్ అభ్యర్థి నరాల శేఖర్ ను గెలిపించాలని
బారి ఊరేగింపుతో తరలిన వార్డ్ ప్రజలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద జరిగిన కేటీఆర్ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రోడ్ షో మరియు మీటింగ్ కు 21 వార్డ్ నుండి బారీగా వార్డ్ ప్రజలు ఊరేగింపుతో తరలి వెళ్లారు కేటీఆర్ రోడ్ షో కు భారీగా ఊరేగింపుతో వెళ్లిన 21 వ వార్డ్ ప్రజలు నరాల శేఖర్ ను గెలిపించాలని,కార్ గుర్తుకె ఓటు వేయాలని,కెసిఅర్,కేటీఆర్, చల్మెడ లక్ష్మీ నరసింహారావు నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు.రోడ్ షో సందర్భంగా విచ్చేసిన కేటీఆర్ గారికి మాజీ సర్పంచ్ సీనియర్ బీఆర్ఎస్ నాయకులు పొలాస నరేందర్ స్వాగతం పలికారు. కేటీఆర్ రోడ్ షో సందర్భంగా భారీగా తరలి వెళ్ళిన 21 వ వార్డు ర్యాలీలో వార్డ్ ఇంచార్జీ గడ్డం భూమారెడ్డి,మామిడిపెల్లి రవి,గంద్ర కిరణ్ కుమార్,మహిపాల్ రెడ్డి,దొబ్బాల జలంధర్,ముంజ దషగౌడ్, ఎస్ నర్సింగరావు, పొలాస వాసు పాటుగా మాజీ కౌన్సిలర్ నరాల లావణ్య, ఒడ్యాల హరిత, పొలాస విజయ,వార్డ్ నాయకులు ధమ్మా భాస్కర్,నేరేళ్ళ సంతోష్,బెల్ల దిలీప్,ఇప్పపుల వెంకటేష్,సంజీవ్,అవుట బాబు,బత్తుల చింటు, పొలాస చక్రి తదితరులతో పాటు వార్డ్ ప్రజలు,కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



# ఒకే రోజు 6 లక్షల 50వేల విలువ గల రెండు రోజుల ఎల్వోసి మంజూరు చేపించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.1309/CMRF-LOC/2026, Dated:03-02-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:31-01-2026

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Egolapu Devavva, W/O THIRUPATHI, H.NO3-41/1 , RAMARAOPALLE, RAJANNA SIRCILLA to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.**5,00,000/-(Rupees Five Lakh Only**) to undergo Pseudoaneurysm repair.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI SRINIVAS AADI ,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP
Copy to:
Egolapu Devavva,
W/O THIRUPATHI,
H.NO3-41/1 , RAMARAOPALLE, RAJANNA SIRCILLA

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని చందుర్తి మండలం రామారావు పల్లి గ్రామానికి చెందిన ఎగోలపు దేవవ్వ కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 5 లక్షలు రూపాయలు,మేడిపల్లి మండలం కట్లకుంట గ్రామనికి చెందిన బియ్య అజయ్ కు 1 లక్షల 50 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కిన్నెర కవిత సతీష్ గెలుపుకై ఇంటింటి ప్రచారం

మాజీ కౌన్సిలర్ చకిలేల.అలివేణి నాగరాజు

మాజీ మంత్రి ఎర్రబెల్లి. దయాకర్ రావు

తొర్రూర్ ఫిబ్రవరి 06. నీలగిరి వార్త

తొర్రూరు మున్సిపల్ పరిధిలోనీ 9వ వార్డులో మాజీ కౌన్సిలర్ చక్కెర అలివేణి నాగరాజు ఇంటింటి ప్రచారం చేస్తూ తొమ్మిదో వార్డ్ అభ్యర్థి కిన్నెర కవిత సతీష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. పోయిన ఎన్నికలలో 9వ వార్డు నుంచి అఖండ మెజార్టీతో నన్ను గెలిపించాలని ఈసారి సామాజికపరంగా రిజర్వేషన్ కావడంతో కిన్నెర సతీష్ కు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అవకాశం ఇచ్చారని ఈ ఎన్నికలలో కిన్నెర కవిత సతీష్ ను అత్యధిక మెజారిటీ తో గెలుపొందాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఇంటింటి ప్రచారం చేశారు. టిఆర్ఎస్ తొమ్మిదవ వార్డు అధ్యక్షులు నిమ్మల. శేఖర్, ముత్తినేని.మనీ, మారోజు. నరేష్,,దినేష్ ,నరేష్, కిరణ్, రామగిరి రవిశంకర్, గండి కార్తీక్, దొమ్మాటి. ఉపేందర్, మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా మణులు పాల్గొని కిన్నెర కవిత కారు గుర్తుకు ఓటు వేసి అఖండబ్యాటితో గెలిపించాలని కోరారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## అక్రిడిటేషన్ కార్డుల జారీకి దరఖాస్తుల ఆహ్వానం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



PRESS RELEASE

Dated: 06.02.2026

**Applications invited for issue of Accreditation Cards**

The Hon'ble Minister, for Information & Public Relations Department has inaugurated the website of the I&PR department and also the accreditation module on 02.02.2026. The Department of Information & Public Relations has called for online applications for issue of Accreditation cards for the year 2026-28. The validity of the existing Accreditation cards will expire on 28.02.2026 and as such new accreditation cards are being issued to all the eligible Working Journalists for the years 2026-28.

The media managements shall submit the list of names for State Level Accreditation cards the Commissioner, Information and Public Relations, Hyderabad and the names for district level accreditation cards may be sent to the concerned DPRO's of the districts. The Journalists whose names are sent by the Managements are requested to submit their applications for accreditation cards through online by visiting the Department website http://ipr.telangana.gov.in. The dates for submission of applications through online at State Level and at District level is 09.02.2026.

Issued by Commissioner, Information and Public Relations Department

సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి 02-02-2026 న డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్ (ఐ&పీఆర్) విభాగం వెబ్‌సైట్‌తో పాటు అక్రిడిటేషన్ మాడ్యూల్‌ను అధికారికంగా ప్రారంభించారు. 202628 సంవత్సరాలకు సంబంధించి అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం సమాచార & పౌర సంబంధాల శాఖ ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల చెల్లుబాటు 28-02-2026 న ముగియనున్నందున, అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలియజేసింది. రాష్ట్ర స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు పంపే జర్నలిస్టుల పేర్ల జాబితాను సమాచార మరియు ప్రజా సంబంధాల కమిషనర్, హైదరాబాద్ వారికి పంపాల్సి ఉంటుంది. జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం సంబంధిత జిల్లాల జిల్లా పౌర సంబంధాల అధికారులు (డీపీఆర్‌ఓలు) కు పేర్ల జాబితాను పంపవచ్చు. మీడియా యాజమాన్యాలు సూచించిన జర్నలిస్టులు అక్రిడిటేషన్ కార్డుల కోసం డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్ ను సందర్శించి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులను సమర్పించాలి. రాష్ట్ర స్థాయి ,జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ 09-02-2026 నుండి ప్రారంభమవుతుంది అని సమాచార & ప్రజా సంబంధాల శాఖ కమిషనర్ తెలిపారు.

## 16 వ వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కొండ కనుకయ్య గెలుపునకు కొండ దేవయ్య, పొలాస నరేందర్లు విస్తృత ప్రచారం

- గతంలో వార్డులో చేసిన అభివృద్దే కొండ కనుకయ్యను గెలిపిస్తుందంటున్న వార్డు ప్రజలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో 16 వ వార్డులో కొండ కనకయ్య ప్రచారానికి ప్రజలనుండి భారీ స్పందన వార్డులో గతంలో జరిగిన అభివృద్ధిని చూసి కొండ కనుకయ్యను గెలిపించాలని ఓటర్లకు నేతలు కొండ దేవయ్య, పొలాస నరేందర్లు విజ్ఞప్తి చేశారు ఇచ్చట టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించారు.





# కాంగ్రెస్.. బీజేపీలు తెలంగాణకు చేసిందేమీ లేదు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

కాంగ్రెస్ పార్టీ, బీజేపీ తెలంగాణకు చేసిందేమీ లేదని, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజక వర్గంలో వేములవాడ పట్టణంలో శు క్రవారం నిర్వహించుకుని మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎన్నికల సందర్భంగా బాండ్ పేపర్ మీద రాసి ఇచ్చి ఆరు గ్యారెంటీలు అన్నింటిని వంద రోజుల్లో అమలు చేస్తానని చెప్పిన విషయాన్ని ఆ సందర్భంగా ఆది శ్రీనివాస్ ఇచ్చిన బాండ్ పేపర్ ని ప్రజల ముందు చూపిస్తూ కేటీఆర్ మాట్లాడారు. ఈసారి తనకు ఓటు వేయకుంటే చనిపోతానని నాలుగు సార్లు ఓడిపోయినా అని చెప్పి సానుభూతి డైలాగులతో ఆరోజు ప్రజలను మభ్యపెట్టిన ఆది శ్రీనివాస్ ఆ తర్వాత హామీల అమలు నుంచి మొదలుకొని అభివృద్ధి వరకు అడ్రస్ లేకుండా పారిపోయాడన్నారు. మరోవైపు కేవలం మంత్రి పదవి కావాలన్న ఉద్దేశంతో రేవంత్ రెడ్డి కాళ్లు పట్టుకుంటున్న ఆది శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గానికి ఏమి చేశారో చెప్పాల న్నారు. ఇస్తామన్న ఆరు గ్యారెంటీలలో కనీసం ఒక్కదాన్నైనా అమలు చేశారా అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేటీఆర్ ప్రశ్నించారు. ఒకవేళ ఇన్ని రకాల మోసాల తర్వాత, ద్రోహాల తర్వాత కూడా ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలకు మేము చేస్తున్నదే సరైంది అని, ప్రజలు కాంగ్రెస్ కి అనుకూలంగా తీర్పు ఇస్తున్నారని రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తున్నదని, హామీల అమలు పైన భవిష్యత్‌లోనూ దృష్టి పెట్టే అవకాశమే ఉండదని కేటీఆర్ హెచ్చరించారు. అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన హామీలు ముఖ్యంగా రూ.4వేల పింఛన్, ఆసరా పింఛన్ నుంచి మొదలుకొని రైతు భరోసా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, తులం బంగారం రావాలన్నా ఖచ్చితంగా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలని, అప్పుడే తాము చేస్తున్న మోసాల పైన ప్రజలు కోపంగా ఆగ్రహంగా ఉన్నారన్న విషయాన్ని తెలుసు కుంటుందన్నారు. మరోవైపు ఇదే పార్లమెంట్ నియోజకవర్గం నుంచి రెండు సార్లు ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా చేసింది ఏమీ లేదని, తెలంగాణకు కేంద్రంలోని బీజేపీ ఎలాంటి లబ్ధి చేయలేదన్నారు. ప్రతీ ఇంటికి రూ.15 లక్షలు ఇస్తానని చెప్పిన మోదీ ఆ తర్వాత ఇచ్చిన హామీలన్నింటినీ పక్కన పెట్టారని కేటీఆర్ ఆరోపించారు. ప్రతీసారి ఎన్నికలు రాగానే దేవుడి పేరు చెప్పి కులం, మతం పేరు చెప్పి బీజేపీ ఓట్లు ప్రజలతో వేయించుకుంటుందని కేటీఆర్ విమర్శించారు. ఈసారి కూడా బీజేపీ దొంగ మాటలకు మోసపోవద్దని, కేవలం పేదోళ్ల కడుపులు నింపి తండ్రి లెక్క చూసుకొని తెలంగాణ తెచ్చిన వారెవరో గుర్తుంచుకొని బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలన్నారు. ఈ ఎన్నికల్లో ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెడితేనే కాంగ్రెస్ ప్రభుత్వం ఒకటో అర ఆరు గ్యారెంటీలు అమలు పైన దృష్టి సారిస్తుందన్నారు. ఈ మున్సి పల్ ఎన్నికల్లో వేసే ఓటుతో మరోసారి కేసీఆర్‌ని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునే ప్రస్థానం ప్రారంభం కావాలని కేటీఆర్ అన్నారు. వేములవాడలో జరిగిన ఈ ప్రచార కార్యక్రమంలో కేటీఆర్ తో పాటు స్థానికంగా మున్సిపాలిటీకి పోటీ చేస్తున్న అభ్యర్థులతో పాటు నియోజకవర్గ ఇన్ ఛార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ రామతీర్థం మాధవి రాజు మాజీ జెడ్పీ చైర్మన్ న్యాలాకొండ అరుణ రాఘవరెడ్డి 28 వార్డుల కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ఉన్నారు.



## స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల కోసం సిరిసిల్ల పట్టణ కేంద్రంలో ఫ్లాగ్ మార్చ్

- ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అన్ని వర్గాల ప్రజలు పోలీసులకు సహకరించాలి.
- ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలి, ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవు.
- మున్సిపల్ ఎన్నికలకు పటిష్ట పోలీస్ బందోబస్త్ ఏర్పాటు: జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు సిరిసిల్ల పట్టణ కేంద్రంలో జిల్లా పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిం దన్నారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం స్వేచ్ఛాయుతగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ప్రతి ఒక్కరు ఎన్నికల ప్రవర్తన నియ మావళి తప్పక పాటించాలని,ఎన్నికల నియమావళి ఉల్లంఘించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ ఎన్నికల నేప థ్యంలో అవాంఛనీయ సంఘటనలు తలెత్త కుండా పటిష్ట పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన, గొడవలు సృష్టించాలని చూసిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే విధంగా అక్రమ మద్యం, డబ్బు, ఇతర వస్తువులు రవాణా చేస్తే పోలీస్ వారికి సమాచారం అందించాలన్నారు. ఫ్లాగ్ మార్చ్ లో సిరిసిల్ల డిఎస్పీ నాగేంద్రచారి, ఇన్స్పెక్టర్ లు కృష్ణ, శ్రీనివాస్, ఆర్.ఐ సురేష్, ఎస్.ఐ లు శ్రీకాంత్, ఉపేంద్రచారి, రాజు, దిలీప్, రాహుల్ రెడ్డి, లక్ష్మణ్, వీనితా రెడ్డి, జునైద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## రామన్నపేట అంగన్వాడి కేంద్రంలో అక్షరభ్యాసం అన్నప్రాసన కార్యక్రమం

- రామన్నపేట సర్పంచ్ ఆద్వర్యంలో బాలమృతం గుడ్లు పంపిణీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలంలోని రామన్నపేట గ్రామంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ ఆదేశాల మేరకు అంగన్వాడి కేంద్రంలలలో నూతన సర్పంచ్ చింతలపల్లి వెంకటరెడ్డి ఉప సర్పంచ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి షాబాన పాల్గొని పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు మరియు పోషకహార బలమృతం గుడ్లు పాలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ మరియు ఏఎల్ఏంఎస్సి కమిటీ సభ్యులు గర్భిణీ స్త్రీలు తల్లులు ఆశ వర్కర్ మరియు అంగన్వాడి టీచర్ రాధిక తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.






# అనారోగ్య సమస్యలతో బండి ప్రకాష్, అప్పసి నారాయణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

అనిల్ భగత్ : ఇటు కర్షకులు, అటు కార్మికులు ఇద్దరూ దేశానికి రెండు కాళ్లూ అని సింగరేణి ప్రాంతంలో 1980 అనంతరం పురుడు పోసుకున్న నిషేధిత సింగరేణి కార్మిక సమైక్య సికాస ఉద్యమం బొగ్గు గనుల్లో కార్చిచ్చును లేపింది. రెండు దశాబ్దాల పాటు విరామం లేకుండా సాగిన ఉద్యమం కార్యకలాపాలు నాడు ఉమ్మడి రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతంగా మారింది. సింగరేణిలో ఉప్పెనలా లేచిన ఉద్యమం దేశవ్యాప్తంగా పెనుతుఫాన్ సృష్టించి దేశంలో అన్ని కార్మిక వర్గాలను ఆకర్షించింది. సింగరేణి కార్మిక సమైక్య సికాస కార్యదర్శి బండి ప్రకాష్ అనారోగ్య సమస్యలతో మూడు నెలల క్రితం లొంగి పోయారు. పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం ఎఫ్.సీ.ఐ ప్రాంతానికి చెందిన అప్పాసీ నారాయణ అలియాస్ రమేశ్ సింగరేణిలో కొలువు నిర్వహిస్తూ ఉద్యమ బాట పట్టి తెలంగాణ రాష్ట్ర కమిటీ టెక్నికల్ టీమ్ ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహించిన నారాయణ నవంబర్ నెలల్లో డీజీపీ ఎదుట లొంగిపోయారు. లొంగి పోయిన ఇరువురు మాజీ మావోయిస్టులను కలిసిన నీలగిరి వార్త ప్రతినిధి అడిగిన కొన్ని ప్రశ్నలకు సూటిగా కుండ బద్దలు కొట్టినట్లు సమాధానం ఇచ్చారు. ప్రజల యోగ క్షేమాలే ముఖ్యం అంటున్న లొంగిపోయిన మావోయిస్టులు బండి ప్రకాష్ అప్పాసీ నారాయణ మాట్లాడుతూ దశాబ్దాల పాటు అజ్ఞాత జీవితం గడిపి తీవ్ర అనారోగ్య సమస్యలతో లొంగి పోయినట్లు తెలిపారు. రెండు దశాబ్దాల క్రితం ఉద్యమ బాట పట్టి అదృశ్యంగా మారిన మందమర్రి నివాసి మావోయిస్ట్ బబ్బెర రవి గురించి మాట్లాడుతూ బబ్బెర రవి అనే వ్యక్తి గురించి తమకు తెలియదని అన్నారు. అనేక కమిటీలు ఉన్న ఉద్యమంలో రవి ఏ కమిటీలో చేరారో నాడు కమిటీ బాధ్యతలు చేపట్టిన వారికి మాత్రమే తెలిసే అవకాశం ఉంటుందని అన్నారు. మారుపేర్లతో ఉండే ఉద్యమ కారుల వివరాలు వెలుగులోకి రావడం కష్టతరమైన విషయం అని రహస్య పార్టీ కావడంతో ఉద్యమం మరో ప్రాంతానికి బదిలీ చేసిన లేదా ఏదైనా ఎన్కౌంటర్ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారు ఎవ్వరు అని విషయాలు తెలిసే అవకా శాలు అతి స్వల్పం అని అన్నారు. ఏజెన్సీ యాక్ట్ అమల్లో ఉన్న మందమర్రి ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా 1000 నుండి 1500 కోట్ల రూపాయల అవినీతి అక్రమ భూ వ్యాపారాలు జరిగాయి అని తెలిసి విచారం వ్యక్తం చేశారు. గిరిజనులు అలాగే స్థానిక ప్రజలను బాధితులుగా చేసి కొందరు కోట్లాది రూపాయలు దోచుకోవడం అన్యాయం అని అన్నారు. ఎవరైనా మావోయిస్టుల పేరు వాడుకుంటూ డబ్బులు వసూలు చేయడం మంచిది కాదని అలాంటి వారి పై పోలీస్ శాఖ చర్యలు తీసుకోవాలని కోరారు. సమాజంలో అన్యాయానికి పీడనకు గురైన వారికి అండగా నిలబడి స్వరం వినిపిస్తు ఉంటానని స్పష్టం చేశారు. అనారోగ్య సమస్యలతో లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం వైద్య సదుపాయాలు అందించి ప్రవేశపెట్టిన పునరావాసం సాధ్యమైన స్థాయిలో త్వరగా అందిస్తే బాగుంటుందని కోరుకుంటున్నారు సామాన్య కోల్ బెల్ట్ ప్రజలు.



## దేవాంగ సంఘం నిర్మాణానికి భూమి పూజ

**కోటగిరి, ఫిబ్రవరి 6, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండల కేంద్రంలోని శ్రీ చాముండేశ్వరి ఆలయంలో దేవాంగ సంఘం నిర్మాణానికి స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ శుక్రవారం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా దివాంగ కుల సంఘం వారు మాట్లాడుతూ సంఘం నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మంజూరు అయినట్లు సంఘం సభ్యులు తెలిపారు. టిఆర్ఎస్ హయాంలో 10 లక్షలు మంజూరైనట్లు దానిని సంఘం సభ్యులు రేటెండర్ వేయడం జరిగింది ఇది కూడా ఈ బడ్జెట్ పూర్తి కావడంతో సంఘం నిర్మాణం నిర్ణయించుకుంటామని తొందరగానే పూర్తి నిర్మాణాన్ని చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బర్ల మధు, మల్లికార్జున్, అరుణ్ గౌడ్, డి ఈ భట్టాచార్య, ఏఈ నవదీష్ గౌడ్, అదిలాబాద్ ఆర్ అండ్ బి డి ప్రవీణ్ కుమార్, సంఘ అధ్యక్షులు విష్ణు, సభ్యులు గంగారం, దత్తు, నర్సింలు, నాగభూషణం, రమేష్, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.



# సుల్తానాబాద్ లో బిజెపి ప్రచారం!!

- నాలుగు పదిహేనవ వార్డుల ప్రచారం!
- కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్సీమల్క కొమురయ్య
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి పిలుపు

**సుల్తానాబాద్ ఫిబ్రవరి-06 నీలగిరి వార్త**

మున్సిపల్ ఎలక్షన్స్ లో భాగంగా సుల్తానాబాద్ మున్సిపాలిటీ పదిహేను నాలుగవ వార్డులలో అభ్యర్థులు గుడ్ల బిందు వెంకటేష్, మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ లను గెలిపించాలని బిజెపి సుల్తానాబాద్ మున్సిపాలిటీ ఇంచార్జి రాణి రుద్రమదేవి, ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య బిజెపి శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అనంతరం కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి సుల్తానాబాద్ మున్సిపల్ ఇంచార్జి రాణి రుద్రమదేవి మాట్లాడుతూ దేశం మొత్తం కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై దాదాపు అన్ని రాష్ట్రల్లో బిజెపి అధికారం లోకి వచ్చిందని సుల్తానాబాద్ అభివృద్ధి చెందాలి అంటే బిజెపి అభ్యర్థులు అందర్నీ ప్రజలు ఆదరించాలని, పదిహేను,నాలుగవ వార్డు అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించి, మున్సిపల్ పీఠం కైవసం చేసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, మీసా అర్జున్ రావు, కడారి అశోక్ రావు, సొదరి మహేందర్ యాదవ్, కాసెగోని నిర్మల, కామని రాజేంద్రప్రసాద్, కందుల శ్రీనివాస్, వేగోళం శ్రీనివాస్, కొమ్ము తిరుపతి, ఏగోళపు సదయ్య గౌడ్ చాతరాజు రమేష్, కోట నాగేశ్వర్ ,కొల్లూరి సంతోష్, కొమ్మిడి రాజేందర్ రెడ్డి, సాయికిరణ్, భూసారపు సంపత్, తదితరులు పాల్గొన్నారు...





# ముగిసిన మొదటి దశ ప్రయోగ పరీక్షలు ఐదవ రోజు 24 మంది గైర్హాజరు

**వరంగల్/నెక్కొండ 06 ఫిబ్రవరి నీలగిరి వార్త**

ఇంటర్మీడియట్ జూనియర్ కళాశాలల్లో మొదటి దశ ప్రయోగ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం నాడు జిల్లా వ్యాప్తంగా 18 కేంద్రాల్లో జనరల్, ఒకేషనల్ ప్రయోగ పరీక్షలు రెండు పూటలా నిర్వహించబడ్డాయి. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు పకడ్బందీగా నిర్వహించబడ్డాయి. సీసీ కెమెరా నిఘాలో బోర్డు నిబంధనల మేరకు నిర్వహించినట్లు తెలిపారు. ఉదయం జనరల్ మొత్తం 304 విద్యార్థులకు గాను 295 మంది హాజరు కాగా 9 మంది గైర్హాజరయ్యారు. ఒకేషనల్ మొత్తం 207 విద్యార్థులకు గాను 199 హాజరు కాగా 8 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం జనరల్ మొత్తం 217 విద్యార్థులకు గాను 214 మంది హాజరు కాగా ముగ్గురు గైర్హాజరయ్యారు. ఒకేషనల్ 79 మొత్తం విద్యార్థులకు గాను 75 హాజరు కాగా నలుగురు గైర్హాజరయ్యారు. పరీక్షలను డీఈసీ సభ్యులు మాధవరావు, విజయ నిర్మల, ఫ్లయింగ్ స్క్వాడ్ బృదం ఖయ్యూమ్, కొమురా రెడ్డి తదితరులు పర్యవేక్షించి ఇంటర్మీడియట్ బోర్డుకు సంబంధిత రిపోర్టులు పంపించారు.



# విజయం వైపు దూసుకుపోతున్న బిఆర్ఎస్ 19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి

19వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మౌనిక అశోక్ ముదిరాజ్

19 వ వార్డ్ కౌన్సిలర్ గా గెలిపించండి

**కొల్లాపూర్ నియోజక వర్గం నీలగిరి వార్త**

కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలో ఇంటింటి ప్రచారం చేస్తూ 19వ వార్డు లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మౌనిక అశోక్ ముదిరాజ్ ని అఖండ మెజార్టీతో గెలిపించాలని 19వ వార్డ్ ఓటర్లను కోరారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కౌన్సిలర్ గా మౌనిక అశోక్ ముదిరాజ్ అను నేను పోటీ చేస్తున్నాను. నను అత్యధిక అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ జోరుగా ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఓటర్లు మౌనిక అశోక్ ముదిరాజ్ కు జై కొడుతూ టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేస్తామని అన్నారు. అభ్యర్థి మౌనిక అశోక్ ముదిరాజ్ మాట్లాడుతూ 20 సంవత్సరాల నుండి కొల్లాపూర్ లో ప్రజా జీవితంలో ఉన్నానని 19వ వార్డు అభివృద్ధికి తోడ్పటు అందిస్తానని, ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చానని 19వ వార్డ్ అభివృద్ధి తమ ధ్యేయమని, 19వ వార్డ్ అభివృద్ధి కొరకు ఎవరితోనైనా పోరాడతానని, ప్రజల అభివృద్ధి కోసం వార్డు అభివృద్ధి, కోసం, పాటు పడతానని ప్రజలకు వాగ్దానం చేసినారు. 19వ వార్డు ప్రజలు ఎవరికి ఎప్పుడు ఏ కష్టం, ఏ ఆపద వచ్చిన వచ్చి ప్రత్యక్షంగా కలవగలనని మీ సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని 19వ వార్డు సభ్యులకు మౌనిక అశోక్ ముదిరాజ్ హామీ ఇచ్చారు. పెన్షన్లు గాని, ఇల్లు లేని వారికి ఇల్లు కానీ, ఏ ఆపద వచ్చిన కలవండి, మీ సమస్యలు నా సమస్యగా తీసుకొని పరిష్కరిస్తా అని ఈ సందర్భంగా అన్నారు. టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీ తో గెలిపించాలని 19వ వార్డు సభ్యులను నాయకులను కార్యకర్తలను మనస్ఫూర్తిగా కోరారు.





# మత్తు పదార్థాలను వాడకండి

**గంపలగూడెం నీలగిరి వార్త**

గంజాయి ,నల్ల మందు, బ్రౌన్ షుగర్, హెరాయిన్, క్రో కైన్ లాంటి మత్తు పదార్థా లు ( మాదకద్రవ్యాలు) విద్యార్థులు, యువత సేవించడం( ఉపయోగించడం) ద్వారా వారి జీవితాలు నాశనం అయిపోతాయని, అందువలన విద్యార్థులు, యువకులు, ప్రజలు వాటికి దూరంగా ఉండాలని గంపలగూడెం మండల పోలీస్ స్టేషన్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి అనిల్ అన్నారు. డ్రగ్స్ పై దండయాత్రలో భాగంగా శుక్రవారం నాడు గంపలగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ ఆధ్వర్యంలో డ్రగ్స్( మత్తు పదార్థాలు) వాడకం వలన వచ్చే దుష్ఫలితాల గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను మాదకద్రవ్యాలు ఉపయోగించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం లేకుండా చేయడానికి ప్రజలందరూ తమ వంతు కృషి చేయాలని, ఎక్కడైనా మత్తు పదార్థాలు రవాణా, అమ్మకాలు జరుగుతున్నాయని తెలిసిన వెంటనే పోలీస్ స్టేషన్ అధికారికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి పివిడిఎల్ నరసింహారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి శ్రీనివాస్, డి పి ఆర్ టి యు నాయకులు బి జమలయ్య, ఎస్ఎంసి అధ్యక్షులు కోట అంజయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# సిద్ధార్థ విద్యాలయాన్ని సందర్శించిన డివైఈవో

**గంపలగూడెం, నీలగిరి వార్త**

రానున్న రోజుల్లో జరగబోయే10 తరగతి( ఎస్ఎస్సి) పరీక్షలకు పదవ తరగతి విద్యార్థులు సంసిద్ధంగా ఉండాలని, ఎస్ ఎస్ సి పరీక్షలకు సంబంధించి కీలక సూచనలు పదవ తరగతి విద్యార్థులకు తిరువూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి ఏ శ్యాంసుందర్రావు సూచించారు . శుక్రవారం నాడు ఊటుకూరు గ్రామంలోని సిద్ధార్థ విద్యాలయాన్ని డివైఈవో ఏ శ్యామసుందర్రావు సందర్శించారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు స్కూల్ కరస్పాండెంట్ చెరుకూరి కృష్ణారావు డివైఈఓ కు ఘన స్వాగతం పలికారు. అనంతరం సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చెరుకూరి కృష్ణారావు ,డైరెక్టర్ మణికంఠ, అధ్యాపక బృందం డివైఈవో ఏ శ్యాంసుందర్రావుకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.




# అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ కు ఓటేసి గెలిపించండి

**నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 6**

రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణం లోని 31వ వార్డులో సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి పాల్గొని 31 వ వార్డు ప్రజలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బూర్ల సరోజన గంగయ్య ను మీరూ గెలిపిస్తే ఇండ్లు లేని వారాందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇప్పిస్తాడు, అలాగే ఇంటి ఇంటికి నల్ల నీళ్లు తెప్పిస్తాడు, మురికి కాలువలు కట్టిస్తాడు, అభివృద్ధి చేస్తాడు చేసి చూపిస్తాడు, ఇంతకముందు తెరాస కు ఓటేస్తే ఎం అభివృద్ధి కాలేదు అని వార్డుప్రజలు చెబుతున్నారు, అలాంటి వారిని మళ్ళీ ఓటేద్దామా...31వ వార్డు ప్రజలు అలోచించాలి.రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ ది, మున్సిపల్ కౌన్సిలర్ లు కాంగ్రెస్ వాళ్ళే అయితే అభివృద్ధి జరుగుతుంది,కాబట్టి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ని గెలిపిస్తే రేపు సీఎం వద్దకు వెళ్లి సిరిసిల్ల ప్రజలు ఓటేసి గెలిపించినారు నా వార్డు ప్రజల కు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయమని అడుగుతాడు, నా వార్డు కు బోర్లు కావాలి, నా వార్డు కు సిసి రోడ్లు కావాలి అని అడుగుతాడు తీసుకువస్తాడు. కాబట్టి కాంగ్రెస్ కు ఓటేసి గెలిపించండి అని కోరారు.గత మున్సిపల్ కౌన్సిలర్ లు బి ఆర్ ఏస్ వాళ్ళేఅప్పుడు ఒకొక్క కౌన్సిలర్ లు డబల్ బెడ్ రూమ్ కు ఒక్కొక్కరి దగ్గర ఎంత డబ్బులు గుంజారో నాకంటే ఎక్కువ మీకే తెలుసు అలాంటి వాళ్ళ కు ఓటేస్తారా..? ప్రజపాలన అందిస్తున్న కాంగ్రెస్ ఓటేస్తారా....? ఒక్కసారి మీరందరు ఆలోచన చేయాలి, ఈ సారైన కాంగ్రెస్ పార్టీ కి అవకాశం ఇవ్వండి అవినీతికి తావు లేకుండా మీకు సేవ చేయడానికి 31వ వార్డు అభ్యర్థి బూర్ల సరోజన గంగయ్య ను భారీ మెజారిటీ తో గెలిపించండి అని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి కోరారు. అయన వెంట సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చక్రధర్ రెడ్డి, 31వ వార్డు అభ్యర్థి బూర్ల సరోజన గంగయ్య, కాంగ్రెస్ పార్టీ ఏఎంసి డైరెక్టర్ ఖాజా, మరియు 31వ వార్డు ప్రజలు మహిళలు యువకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# గల్లి గల్లి కాదు ఇంటింటికి తిరిగి ప్రచారం చేస్తాం

బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమం వివరిస్తాం

18వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి జలకం శ్యామల

**కొల్లాపూర్ నియోజక వర్గం నీలగిరి వార్త**

కొల్లాపూర్మున్సిపాలిటీ లో ఇంటింటి ప్రచారం నిర్వహించి 18వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి జలకం శ్యామల ను భారీ మెజార్టీతో గెలిపించలని ఇంటింటి ప్రచారం జోరుగా చేపట్టారు. వార్డు ఇన్చార్జిగా మాజీ సర్పంచ్ రాజేష్ 18 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించి ప్రజలను అభ్యర్థించారు. ఈ సందర్భంగా 18వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి జలకం శ్యామల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిని కాగితం అని కల్యాణలక్ష్మి’ చెక్కులు అటు ‘తులం బంగారం’ అతీగతి లేదని, కొన్ని జిల్లాలో యూరియా కోసం తెల్లవారుజాము నుంచే అన్నదాతలు రోడ్లపై పడిగాపులు కాస్తున్నా ప్రభుత్వం కళ్లు తెరవడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లయినా అందని 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై సోయి లేదని కొల్లాపూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి మీ ముందే ఉందని ప్రతి వార్డులో సి.సి.రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మించాం అలాగే కొల్లాపూర్ పట్టణ రూపు రేఖలు మార్చాం అన్ని వారన్నారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి జలకం శ్యామల వారితోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు 18వ వార్డు ఇంచార్జ్ నాయకులు మాజీ సర్పంచు రాజేష్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# జాతిపితకు ఉండాల్సిన లక్షణాలు అర్హతలు కేసిఆర్ కు లేవు

కుటుంబం కోసం పదవుల కోసం తాపత్రయపడే

వ్యక్తి జాతిపిత ఎలా అవుతాడు

సూటిగా ప్రశ్నించిన ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ

కోశాధికారి హనుమంతు నాయక్.

**శంషాబాద్. ఫిబ్రవరి 6 నీలగిరి వార్త**



తెలంగాణ జాతికి జాతిపిత కెసిఆర్ అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొనడాన్ని లంబాడా హక్కుల పోరాట సమితి జాతీయ కోశాధికారి తెలంగాణ ఇన్చార్జ్ హనుమంతు నాయక్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం శంషాబాద్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతిపితకు ఉండాల్సిన అర్హతలు లక్షణాలు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఏ మాత్రం లేవని ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే తన కుటుంబ సభ్యులను బంధువులను ప్రభుత్వంలో చేర్చుకొని వారికి పదవులు కట్టడపెట్టడంలో ఆయన చూపిన చొరవ ప్రజలపై చూపలేదని అన్నారు . దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని ప్రకటించి స్వయంగా తానే ముఖ్యమంత్రి పీఠాన్ని దక్కించుకొని బంధుప్రీతిని బయట పెట్టడంతో పాటు పదేళ్ల కాలంలో ఆయన చేయని అవినీతి అంటూ లేదని తీవ్రంగా తీయబడ్డారు . తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన ఉద్యమకారుల కుటుంబాలను పట్టించుకోకుండా కేవలం తన కుటుంబ సభ్యులకు పదవులను వారికి ఆర్థికంగా లబ్ధి చేకూరే పనులను మాత్రమే చేపట్టారని హనుమంతు నాయక్ విమర్శించారు. తెలంగాణ పార్టీ అధికారంలోకి రాగానే ఓ దళితుడికి కానీ గిరిజనుడికి కానీ ముఖ్యమంత్రి పదవిని అప్పగించి ఉంటే ఆయనకు జాతిపిత అని పిలిచేవారమని అన్నారు. అహంకారానికి నిలువెత్తు రూపమైన కేసీఆర్ అడుగడుగునా బంధుప్రీతి అవినీతి ని పెంచి పోషించారని అలాంటి వ్యక్తిని జాతిపిత అని సంబోధించడం ఏమాత్రం సమంజసం కాదని పేర్కొన్నారు . మద్యానికి బానిసగా మారి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన కేసీఆర్ యువతకు ఏం సందేశం ఇస్తానని ప్రశ్నించారు. తనలా మద్యం తాగి ప్రభుత్వ ఖజానాను దోచి బంధువులకు అప్పగించాలని సూచిస్తారా అని పేర్కొన్నారు.

# అక్రిడిటేషన్ కార్డుల జారీకి ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

- కలెక్టర్ పమేలా సత్పతి - ఈ నెల 9 నుంచి

ఆన్లైన్ లో దరఖాస్తులు సమర్పించాలి

**కరీంనగర్, నీలగిరి వార్త ఫిబ్రవరి -06:**

సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో 202628 సంవత్సరానికి జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల జారీ కోసం ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్ పర్సన్, కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుతం అమల్లో ఉన్న అక్రిడిటేషన్ కార్డుల కాలపరిమితి గడువు ఈ నెల 28వ తేదీతో ముగియనున్నందున అర్హత కలిగిన జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు.జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డుల కోసం మీడియా యాజమాన్యాలు తమ జర్నలిస్టుల పేర్ల జాబితాను జిల్లా పౌరసంబంధాల అధికారికి సమర్పించాలని సూచించారు.యాజమాన్యాల ద్వారా పంపిన పేర్లలో ఉన్న జర్నలిస్టులు సమాచార పౌరసంబంధాల శాఖ అధికారిక వెబ్ సైట్ http://ipr.telangana.gov.in ద్వారా ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లా స్థాయిలలో ఆన్ లైన్ దరఖాస్తులను ఈ నెల 9వ తేదీ నుంచి సమర్పించాలని తెలిపారు. అర్హులైన జర్నలిస్టులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

## దీపావళిసామానుల తయారీదారులకు అవగాహన సదస్సు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు ఫైర్ స్టేషన్ పరిధిలోని దీపావళి సామానుల తయారీదారులకు అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. కొవ్వూరు అగ్నిమాపక కేంద్ర పరిధిలోని ఎల్ఈ1 లైసెన్స్ దారులైన 13 మంది ఎల్ఈ 5 లైసెన్సుదారులైన ఒకరు ఉన్నారని వారికి తయారీ సమయంలో ప్రమాదం జరిగినప్పుడు ఎదుర్కోవాల్సిన పరిస్థితులను వివరంగా శిక్షణ కార్యక్రమం ఇస్తున్నామని కొవ్వూరు ఫైర్ ఆఫీసర్ వేణు తెలిపారు. డి సి పి మరియు సి ఓ టు సిలిండర్ లను ఉపయోగించే విధానం నీటి పంపులు ఉపయోగించే విధానాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఇందుకు అందరి యజమానులు మరియు కార్మికులు శిక్షణలో పాల్గొన్నారు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం యజమానులకు మరియు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం తర్వాత జిల్లా ఫైర్ ఆఫీసర్ వారి ఆదేశాల మేరకు సర్టిఫికెట్లను అందజేస్తామని అది వారి లైసెన్సు రెన్యూవలకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ వీ ఎస్ న్ ఎస్ వేణు ఫైర్ ఆఫీసర్ ,ఎస్ సీతారామయ్య ఎస్ ఎం ఎల్ ఎఫ్ ,న్ వై రామకృష్ణ ఎఫ్ఎం దీపావళి తయారుదారుల యజమానులు మరియు కార్మికులు పాల్గొన్నారు.



## జనసేన నాయకులు ఆర్థిక సాయం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి గ్రామంలో జనసేన కార్యకర్త బండారు భాస్కర్ ఆరోగ్యరీత్యా మరణించారు . బండారు భాస్కర్ కుటుంబం గత కొంతకాలంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న జనసేన నియోజకవర్గం ఇంచార్జి టీవీ రామారావు జనసేన పట్టణ అధ్యకులు అయితం మణికంఠ కలిసి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ రైతు పుప్పాల సత్యనారాయణ మండల ప్రధాన కార్య దర్శి దుసనపూడి రామాంజనేయులు వితం నాని అవుడు కృష్ణ పూలపల్లి బాలకృష్ణ మేన్ని సత్తిబాబు దేవన సత్యనారాయణ కొత్తపల్లి గణేష్ నేలపాటి పద్మా పోకనాటి ముత్యాలరావు బరిగంటి శ్రీను పోతుల దుర్గ ప్రసాద్ బండారు నాగ కుమారి పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం

**కొవ్వు నీలగిరి వార్త ప్రతినిధి**

. కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించిన కూటమి నాయకులు శుక్రవారం గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలు అయిన డ్రైనేజీ పనులు, రోడ్లు, అలాగే ప్రభుత్వం పాఠశాల లో కూటమి తరుపున అభివృద్ధి పనులు చేయించడం, అలాగే మధ్యాహ్న భోజనం పరిశీలించటం ,పిల్లలను అడిగి తెలుసుకోవటం జరిగింది.గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి మా వంతు బాధ్యతగా కూటమి ప్రభుత్వం తరుపున ప్రజా శ్రేయస్సు కోసం మా వంతు బాధ్యతగా పేరు కోసం కాదురా ఊరుకోసం అనే విదంగా గ్రామ పర్యటన చేయటం జరిగిందని కూటమి నాయకులు తెలిపారు ఈ కార్యక్రమంలో నియోజవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులుఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష్ణ టిడిపి గ్రామాధ్యక్షులు వార్డు సభ్యులు బోల్లా నాగు, ఏఎంసి డైరెక్టర్ జనసేన నాయకులు కొప్పాక విజయ్ కుమార్, కొవ్వూరు జనసేన మండల ప్రధాన కార్యదర్శి పెరుగు శివ, మడిచర్ల నాగరాజు కూటమి నాయకుల పాల్గొన్నారు.



# ఎం.వి.డి.ట్రస్ట్ ఆర్థిక సహాయం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి ఆపదలో, కష్టాల్లో ఉన్న వారిని ఆదుకుంటూ భరోసా కల్పించడం తమ ఎం.వి.డి.ట్రస్ట్ ధ్యేయమని కొవ్వూరు నియోజక వర్గ టీడీపీ నాయకులు, మలకపల్లి సోసైటీ అధ్యక్షులు, ఎం.జె.ఎఫ్. లయన్స్ జొన్నలు గడ్డ సుబ్బరాయ చౌదరి పేర్కొన్నారు. గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలకు ఆర్థికపరమైన భరోసా కల్పించే కార్యక్రమాన్ని మలకపల్లి ఫంక్షన్ హాల్ లో చేపట్టారు. లక్ష్మీ అనే మహిళకు క్రోనిక్ డీసీజ్ గా మారిన స్కిన్ డీసీజ్ తో భాధ పడుతున్న ఆమె కు ఆరోగ్య ఖర్చులకు లక్షరూపాయలను లయన్స్, ఎం.వి.డి.టి కమిటీ అద్వర్యం లో బాధితురాలికి అంద చేశారు. ఆమె కు అవకాశం ఉన్న వారు సహకారం అందించాలని జొన్నల గడ్డ పేర్కొన్నారు. అలాగే గ్రామానికి చెంది, భర్త ఆటో యాక్సిడెంట్ కు గురై న భర్త తో కుటుంభం పోషణ లేక వైద్యం చేయించు కోలేక ఇబ్బంది పడుతున్న పట్నాల వీర నాగ లక్ష్మి కి పది వేల రూపాయలు అందచేశారు. కాగా ఆమెకు మరో ఆరువేల రూపాయలు అందించేందుకు మానవత తాళ్లపూడి శాఖ ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమం లో జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరితో పాటు, ఎం.వి.డి.టి ప్రతినిధి మార్ని రామ్మూర్తి, మద్దిపాటి



ప్రకాశం, సర్పంచ్ రాపాక రాజేశ్వరి, ఉప సర్పంచ్ మద్దిపాటి రామారావు, తాళ్లపూడి లయన్స్ క్లబ్ చైర్మన్ నామన పరమేశ్వరరావు, జోన్ చైర్మన్ యనమదల సుబ్రహ్మణ్యం, చెరుకూరి వెంకట్రావ్, మానవత తాళ్లపూడి అధ్యక్షులు వెలుగుబంటి శ్రీనివాస్, మలకపల్లి కి చెందిన నాయకులు పాల్గొన్నారు.

## నూతన నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి వడ్డి రఘురామ్ కి మద్దతు తెలిపిన పెంటపాడు మండల అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్

### - మాజీ పట్టణ అధ్యక్షుడు గుండెమోగుల నాగు





- పెద్ద ఎత్తున హాజరైన పెంటపాడు మండల నాయకులు, వైసీపీ కార్యకర్తలు

**తాడేపల్లిగూడెం ఫిబ్రవరి 6**

**నీలగిరి వార్త ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు ని నియోజకవర్గ నలుమూలల నుండి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలుస్తూ తమ మద్దతు తెలియచేస్తున్నారు. వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయం, పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గ భాధ్యతలు ఎవరికి అప్పగించినా వారి వెంట ఉంటామని తేల్చి చెపుతున్నారు. ఈ నేపథ్యంలో ఈరోజు వైఎస్ ఆర్సిపి పట్టణ మాజీ అధ్యక్షులు గుండు బోగుల నాగు మాజీ ఏఎంసీ చైర్మన్ గుండు మోగుల వెంకటరమణ అలాగే పెంటపాడు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు కైకాల శ్రీనివాస్ ఆకు తీకపాడు గ్రామం నుంచి సుమారు 100 మంది కార్యకర్తలు మరియు పెంటపాడు మండల వైసిపి నాయకులు తాడేపల్లిగూడెం నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వడ్డీ రఘురాం నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసారు. శాలువాలు, గజమాలలతో సత్కరించి వారి అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కైకాల శ్రీనివాస్ మాట్లాడుతూ తామెప్పుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసమే పనిచేసామన్నారు. మొదట తోట గోపి ఇంచార్జి గా ఉన్నా, తరువాత కొట్టు సత్యనారాయణ ఇప్పుడు వడ్డి రఘురామ్ ఇంచార్జి లుగా ఉన్నారని పార్టీ ఎవరికి భాధ్యతలు అప్పగించినా పార్టీ బలోపేతం పనిచేస్తామని తెలిపారు. పెంటపాడు మండలం తరపున తమ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని పెంటపాడు మండలం నుండి పార్టీ బలోపేతం కోసం ఎప్పుడూ అందుబాటులో ఉంటామని వెల్లడించారు.వడ్డి రఘురామ్ నాయుడు మాట్లాడుతూ పార్టీలో ఉన్న ప్రతీ కార్యకర్తకు ఒకే అజెండా అని అది జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా చూడడమే అని అన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన భాధ్యతలు అంతకరణ శుద్ధితో నిర్వహించి నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయలన్నారు. ప్రతీ కార్యకర్త ఇక్కడ ఇంచార్జీ అన్నారు. ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందన్నారు. వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అందరు సమిష్టి గా పార్టీ విజయానికి కృషి చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో రాచర్ల సర్పంచ్ భర్త వాకా సుబ్బారావు, వైఎస్ఆర్సిపి నాయకులు నిమ్మల పెద కాపు, వేరాబత్తుల సత్యనారాయణ, సోమిశెట్టి శ్రీను,గాదె సాయి, చీకటి మిల్లి నాగేష్,చింతాల నాగరాజు, దాసం బూరియ్య,ఆకుల శ్రీను, అలగంజి చిట్టిబాబు, గుండెపు కృష్ణ వేణి, బుద్దన చంటి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ప్రజా సంఘాలకు పార్కుల అభివృద్ధి బాధ్యత

- భీమిలి రోడ్ల విస్తరణపై త్వరితగతిన నివేదిక
- ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

**విశాఖ/భీమిలి/మధురవాడ**

**నీలగిరి వార్త ప్రతినిధి ఫిబ్రవరి 6:**

స్థానిక ప్రజా సంఘాలకు అప్పగించడం ద్వారా పార్కులను, సీఎస్ఆర్ నిధులతో స్మశానాలను అభివృద్ధి చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. భీమిలి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం జీవీఎంసీ మధురవాడ, భీమిలి జోన్ల సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. రెండు జోన్లలో ఉన్న పార్కులు, ఓపెన్ స్పేస్ లు, స్మశానాల సమాచారం, అక్కడున్న సమస్యలపై సమగ్ర వివరాలు అందజేయాలని ఆదేశించారు. ఒక ప్రణాళిక లేకుండా అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్స్ కోసం గోతులు తవ్వడం వల్ల అస్తవ్యస్త స్థితి నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భీమిలి బీచ్ రోడ్డు, మెయిన్ రోడ్డు, తగరపువలస రోడ్డు విస్తరణ వల్ల ఎన్ని కట్టడాలు పోతున్నాయనేది నివేదిక సిద్ధం చేయాలన్నారు. గతంలో భీమిలి - తగరపువలస రోడ్డు విస్తరణ కోసం 150 అడుగుల ఆర్డీపీ తయారు చేసినప్పటికీ, 80 అడుగులకు పరిమితం చేయాలని స్థానికుల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని అధికారులు తెలియజేశారు. ఎండాడ రైతుబజార్ కోసం స్థలాన్ని ఎంపిక చేయాలని, నిర్మాణంలో ఉన్న సాగర్ నగర్ - ఎండాడ రోడ్డు మధ్యలో అడ్డంకులు తొలగించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. భీమిలిలో తాగునీటి సమస్య ఎక్కువగా ఉందని వాటర్ ఫిల్టరేషన్ ప్లాంట్ లేకపోవడంతో క్లోరినేటెడ్ నీటినే తాగాల్సి వస్తుందని స్థానిక నాయకులు ఫిర్యాదు చేయగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. చిల్లపేట చెరువు, ఎండాడ చెరువు దగ్గర వాకింగ్ ట్రాక్ సహా సుందరీకరణ పనుల డిజైన్లు తయారు చేయాలన్నారు. అసంపూర్తిగా ఉన్న కళ్యాణ



మండపాలను గుర్తించి పూర్తి చేయాలని, తగరపువలసలో కళ్యాణ మండపం కోసం స్థలాన్ని అన్వేషించాలని సూచించారు. పర్యాటకులను ఆకర్షించేలా బీచ్ రోడ్డులో విగ్రహాలు ఏర్పాటు చేయాలన్నారు. గంట స్తంభం దగ్గర మార్కెట్ వివాదాన్ని పరిష్కరించాలని, లైట్ హౌస్ ప్రాంతం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు వి. అయ్యప్ప నాయుడు, నాగేంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజు, కార్పొరేటర్ గాడు చిన్ని కుమారి లక్ష్మి, కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర, మొల్లి లక్ష్మణరావు, కె.అచ్యుతరావు, లొడగల జానకిరామ్, కొప్పల రమేష్, తమ్మిన సూరిబాబు, చెట్టిపల్లి సన్యాసిరావు, పాసి త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు క్యాబ్ డ్రైవర్ల దేశవ్యాప్త సమ్మె

### - కనీస వేతనాల అమలుకు డిమాండ్

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి6 నీలగిరి వార్త ప్రతినిధి**

కనీస ఛార్జీలు, డ్రైవర్ల పని పరిస్థితులపై ఓలా, ఉబర్, ర్యాపిడో డ్రైవర్లు శనివారందేశవ్యాప్త సమ్మెకు దిగనున్నారు. తెలంగాణ గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్ల యూనియన్‌తో పాటు వివిధ కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈ సమ్మె నిర్వహిస్తున్నారు. కనీసం ఆరు గంటల పాటు డ్రైవర్లు ఈ సమ్మెలో పాల్గొంటారని కార్మిక సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు. సమ్మె కారణంగా దేశవ్యాప్తంగా క్యాబ్, ఆటో, బైక్ ట్యాక్సీ సేవలకు అంతరాయం ఏర్పడనుంది. సమ్మెలో పాల్గొనే డ్రైవర్ల సంఖ్యను బట్టి ఆయా ప్రాంతాల్లో సేవల్లో సమ్మె తీవ్రత కనిపించనుంది. కనీస ఛార్జీలు, గిగ్ వర్కర్ల పని పరిస్థితులను నిరసిస్తూ ఈ ఆందోళన చేపడుతున్నట్లు తెలంగాణ గిగ్ అండ్ ఎ÷–లాట్‌ఫామ్ వర్కర్ల యూనియన్ పేర్కొంది.క్యాబ్ సేవలను నియంత్రించేందుకు తీసుకొచ్చిన మోటార్ వెహికల్ అగ్రిగేటర్ గైడ్‌లైన్స్, 2025 ఉన్నప్పటికీ ఆయా ఎ÷–లాట్‌ఫామ్స్ మాత్రం ఇష్టానుసారం ఛార్జీలు నిర్ణయిస్తున్నాయని కార్మికసంఘాలు పేర్కొంటున్నాయి. కాబట్టి ప్రభుత్వమే జోక్యం చేసుకుని కనీస ఛార్జీలను నిర్ణయించాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రైవేటు వాహనాలను కమర్షియల్ అవసరాలకు వినియోగించడంపై చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాల ప్రతినిధులు కోరుతున్నారు. డ్రైవర్ల ఆదాయానికి రక్షణ కల్పించడంతో పాటు, పని పరిస్థితుల మెరుగు కోరుతూ ఈ సమ్మె చేపడుతున్నారు.




# మైత్రీ మూవీ మేకర్స్‌తో నవీన్ పోలిశెట్టి చిత్రం

'అనగనగా ఒక రాజు' చిత్రంతో మొదటిసారి రూ.100 కోట్ల క్లబ్‌లో చోటు దక్కించుకున్నాడు టాలీవుడ్ యంగ్ అండ్ ఎనర్జిటిక్ స్టార్ నవీన్ పోలిశెట్టి. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ విజయంతో నవీన్ పోలిశెట్టి తన కెరీర్‌లో తొలి వంద కోట్ల మైలురాయిని అందుకున్న నటుడిగా నిలిచారు. అయితే ఈ అద్భుతమైన విజయంతో ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ స్పందిస్తూ నవీన్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా తమ తదుపరి ప్రాజెక్ట్‌లో నవీన్ భాగమవుతుండడంతో ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు ప్రకటిం చింది. అయితే మైత్రీ బ్యానర్‌లో రాబోతున్న ఈ చిత్రం ఎలా ఉండబోతుందని ప్రేక్షకులకు ఎదురుచూస్తున్నారు.




# అర్జున్ కూతురు హీరోయిన్‌గా సీతాపయనం

## ఈనెల 14న గ్రాండ్‌గా విడుదలకు సన్నాహాలు

యాక్షన్ కింగ్ అర్జున్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన విభిన్న కథా చిత్రం 'సీతా పయనం'. శ్రీ రామ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై రూపొందిన ఈ సినిమా ద్వారా అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ వెండితెరకు కథానాయికగా పరిచయం అవుతుండటం విశేషం. నిరంజన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ వంటి దిగ్గజ నటులు కీలక పాత్రలు పోషించగా, అర్జున్ స్వయంగా ఒక ప్రత్యేక పాత్రలో మెరవనున్నారు. అలాగే ఆయన మేనల్లుడు, యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా కూడా ఈ మూవీలో స్పెషల్ కామియో రోల్‌లో కనిపించబోతున్నారు. ఈ సినిమాను ప్రేమికుల రోజు కానుకగా ఫిబ్రవరి 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది.ప్రస్తుతం అన్ని రకాల పోస్ట్ ప్రొడక్షన్ పనులతో పాటు సెన్సార్ కార్యక్రమాలను కూడా పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఇప్పటికే పాజిటివ్ బజ్‌ను సొంతం చేసుకుంది. ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటికే విడుదలైన పాటలు, ఇతర కంటెంట్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోవడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్‌కు నచ్చే హృద్యమైన అంశాలతో పాటు, అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా ఈ చిత్రాన్ని అర్జున్ అద్భుతంగా తీర్చిదిద్దారు. తెలుగుతో పాటు కన్నడ, తమిళం, మలయాళం మరియు హిందీ భాషల్లో ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో భారీగా విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. సాంకేతికంగా కూడా ఈ సినిమా అత్యున్నత ప్రమాణాలతో రూపొందింది. జి. బాలమురుగన్ సినిమాటోగ్రఫీ అందించగా, ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా పదునైన డైలాగ్స్ రాశారు. యాక్షన్ కింగ్ సినిమా అంటేనే ÷ట్స్ స్పెషల్‌గా ఉంటాయి కాబట్టి, ఈ చిత్రంలోని స్టంట్ సన్నివేశాలకు కిక్ యాస్ కాళీ కొరియోగ్రఫీ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. వినూత్న ప్రచార కార్యక్రమాలతో ప్రేక్షకుల్లోకి వెళ్తున్న మేకర్స్, త్వరలోనే సినిమా థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఫిబ్రవరి 14న ఐదు భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న 'సీతా పయనం' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో వేచి చూడాలి.

# సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో రాకాస

టాలీవుడ్ యంగ్ హీరో సంగీత్ శోభన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'రాకాస' ఇప్పుడు సినీ ప్రియుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. 'మ్యాడ్' సినిమాతో యువ ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు సంపాదించిన సంగీత్ శోభన్ ఈసారి ఫాంటసీ,హారర్ జానర్‌లో కొత్త ప్రయోగంతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఈ చిత్రంలో 'ఆయ్' మూవీ ఫేమ్ నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తుండగా, దర్శకురాలు మానస శర్మ ఈ సినిమాను రూపొందిస్తున్నారు. ఈ సినిమాను పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెల, ఉమేష్ కుమార్ బన్సాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గతంలో నిహారిక నిర్మించిన 'కమిటీ కుర్రోళ్లు' సినిమా బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడంతో, ఆమె నిర్మాణంలో వస్తున్న ఈ కొత్త ప్రాజెక్ట్‌పై కూడా మంచి అంచనాలు ఏర్పడ్డాయి. యువతరానికి దగ్గరగా ఉండే కథలు, కొత్త కాన్సెప్ట్‌కి ప్రాధాన్యం ఇస్తూ నిహారిక నిర్మాణంలో వస్తున్న ప్రతి చిత్రం ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంటోంది. ఇటీవల విడుదలైన 'రాకాస' టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఫాంటసీ ఎలిమెంట్స్, హారర్ బ్యాక్‌డ్రాప్, కామెడీ టచ్ అన్నీ కలగలిపి వినోదభరితంగా టీజర్ ఉండటంతో సినిమాపై బజ్ ఒక్కసారిగా పెరిగింది. సోషల్ మీడియాలో కూడా ఈ టీజర్‌కు మంచి స్పందన లభించింది. అప్పటి నుంచి సినిమా రిలీజ్ ఎప్పుడన్న ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది. ఈ నేపథ్యంలో తాజాగా సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'రాకాస' చిత్రాన్ని 2026 ఏప్రిల్ 3న సమ్మర్ కానుకగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు స్పెషల్ పోస్టర్ ద్వారా వెల్లడించారు. సమ్మర్ హాలిడే సీజన్‌ను టా÷-గ్గ÷ట్ చేస్తూ వస్తున్న ఈ సినిమా ఫ్యామిలీ ఆడియన్స్‌తో పాటు యువతను కూడా ఆకట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తవగా, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఫాంటసీ, హారర్, హిలేరియస్ కామెడీ అంశాలతో ఫుల్ ఆన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రం సంగీత్ శోభన్ కెరీర్‌లో మరో ప్రత్యేక మైలురాయిగా నిలుస్తుందా అనే ఆసక్తి నెలకొంది. విభిన్న జానర్‌లో వస్తున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ఫలితం సాధిస్తుందో తెలుసుకోవాలంటే ఏప్రిల్ వరకు వేచి చూడాల్సిందే.






# మాదక ద్రవ్యాల ప్రభావంతో.. అల్లుకున్న యుఫోరియా

ఎన్నో విజయవంతమైన చిత్రాలకు కేరాఫ్ అడ్రస్ గుణశేఖర్.. . కానీ, కొన్నేళ్లుగా ఆయన సినిమాలేవీ ఆశించిన స్థాయిలో అలరించలేకపోయాయి. ఈ నేపథ్యంలోనే ఈసారి విజయమే లక్ష్యంగా యువతరాన్ని దృష్టిలో పెట్టుకుని తీసిన చిత్రం 'యుఫోరియా' శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. చైత్ర (సారా అర్జున్) ఓ పెద్దింటి అమ్మాయి. చదువులో టాపర్. ఐఏఎస్ అవ్వాలన్నది తన లక్ష్యం. దాని కోసమే పట్టుదలగా పరీక్షలకు సిద్ధమవుతుంటుంది. ఓరోజు తన మిత్రురాలు ఓ పబ్ పార్టీకి పిలవడంతో అమ్మానాన్న అనుమతితో ఆ పార్టీకి వెళ్తుంది. అక్కడే వికాశ్ (విఘ్నేశ్ గవిరెడ్డి)తో పాటు అతని మిత్ర బృందం పరిచయమవుతుంది. చైత్ర అందచందాలు చూసి ఆకర్షితుడైన వికాశ్.. ఆమెపై కన్నేస్తాడు. తను తిరిగి వెళ్తున్న సమయంలో కారులో సరదాగా బయటకు వెళ్దామని ఆఫర్ చేస్తాడు. అయితే వికాశ్‌పై స్నేహభావంతో అతని కారెక్కిన చైత్రకు చేదు అనుభవం ఎదురవుతుంది. డ్రగ్స్ మత్తులో ఉన్న వికాశ్‌తో పాటు అతని మరో నలుగురు మిత్రులు ఆమెపై దారుణ రీతిలో అత్యాచారానికి పాల్పడతారు. మరి ఆ తర్వాత ఏమైంది? రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ రేప్ కేసును సిటీ కమిషనర్ జయదేవ్ (గౌతమ్ మేనన్) ఎలా ఛేదించారు? పేరు మోసిన రాజకీయ నేతలు, వ్యాపారవేత్తల పిల్లలు నిందితులుగా ఉన్న ఈ కేసును పరిష్కరించే క్రమంలో ఎదురైన సవాళ్లేంటి? ఈ కథ లో వింధ్య వేములపల్లి (భూమిక) పాత్రకి ఉన్న ప్రాధాన్యత ఏంటి? ఆమె 'నేను నేరం చేశాను.. శిక్ష విధించండి' అంటూ' హైకోర్టు మెట్లు ఎక్కడానికి వెనకున్న కారణమేంటి? కమిషనర్ జయదేవ్ ప్రారంభించిన 'ఆపరేషన్ యుఫోరియా' లక్ష్యం ఏంటి? అన్నది మిగిలిన కథ. యువతరం మాదకద్రవ్యాలకు అలవాటు పడితే ఏమవుతుంది.. ఆ మత్తులో విచక్షణ కోల్పోయి చేసే తప్పులకు పిల్లల జీవితాలతో పాటు కన్నవాళ్ల జీవితాలు ఎలా తలకిందుల య్యాయి? అనేది ఈ చిత్ర సారాంశం. రెండు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన జూబ్లీహిల్స్ పబ్ అత్యాచార ఘటనతో పాటు మరికొన్ని కీలక సంఘటనల్ని స్ఫూర్తిగా తీసుకుని ఈ కథను అల్లుకున్నట్లు అర్థమవుతోంది. నిజానికి ఈ చిత్ర ట్రైలర్‌తోనే సినిమా కథేంటి? అదెలా సాగనుందన్నది ముందే క్లారిటీగా చెప్పేశారు దర్శకుడు గుణశేఖర్. కాకపోతే దీన్ని ఆయన తెరపై ఏ కోణంలో ఆవిష్కరించారు? దీనిపై ఎంత లోతుగా చర్చించారన్నది అందరిలోనూ ఆసక్తిరేకెత్తించింది. అత్యాచార ఘటనకు సంబంధించిన వార్తల్ని అన్నింటిని ఓ దగ్గర పోగేసి తీసిన సినిమా ఇది. దీంతో ఆసక్తికర డ్రామాగా సాగాల్సిన మూవీ ఒక డాక్యుమెంటరీలా అనిపిస్తుంది.చైత్ర అత్యాచార ఘటన కేసు ఇన్వెస్టిగేషన్ మొదలయ్యాకే కథలో కాస్త సంఘర్షణ కనిపిస్తుంది. ఈ కేసులోని నిందితులతో కమిషనర్ జయదేవ్ వ్యవహరించే తీరు ఆసక్తిరేకెత్తిస్తుంది. ఇలాంటి అత్యాచార కేసుల్లో సాక్ష్యాల సేకరణ ఎలా ఉంటుందన్నది కళ్లకు కట్టినట్లు చూపించారు. ఈ క్రమంలో వచ్చే కొన్ని సన్నివేశాలు సున్నిత మనస్కులకు ఇబ్బందికరంగా అనిపించొచ్చు. అత్యాచార కేసులో జీవిత ఖైదు పడిన వికాశ్ గ్యాంగ్‌కు జైల్లో ఎదురైన అనుభవాలేంటి? కొడుకు చేసిన తప్పునకు ఓ తల్లిగా భూమిక సమాజం నుంచి ఎలాంటి అవమానాల్ని ఎదుర్కొంది? ఆమె తనపై తాను కేసు వేసుకుని కోర్టు మెట్లు ఎక్కడానికి కారణమేంటి? సమాజంలోని మాదక ద్రవ్యాల ముఠాల్ని ఏరిపారేసేందుకు కమిషనర్ జయదేవ్ చేపట్టిన ఆపరేషన్ యుఫోరియా ఏమైంది? అన్నది ద్వితీయార్ధానికి కీలకాంశాలు. ఆసక్తికరంగా సాగాల్సిన సెకండాఫ్ ఇన్ని పాయింట్ల మధ్య గాడి తప్పిన అనుభూతి కలుగుతుంది. తప్పు చేసిన కొడుక్కి సెకండ్ ఛాన్స్ ఇచ్చి.. అతన్ని మళ్లీ దారిలో పెట్టాలనుకునే తల్లి ఆలోచన మెచ్చుకోదగ్గదే అయినప్పటికీ ఆ ప్రయాణాన్ని కన్విన్సింగ్‌గా చూపించలేకపోయారు. పతాక ఘట్టాలు అందర్నీ ఆలోచింపజేసేలా.. మనసుల్ని కదిలించేలా ఉంటాయి.




# ఓటిటిలోకి అవార్డు ఫిలిమ్ సబర్ బోండా

'సన్‌డ్యాన్స్ ఫిల్మ్ ఫెస్టివల్' (యూఎస్) లో ప్రదర్శితమై, విజేతగా నిలిచిన చిత్రం 'సబర్ బొండా'. ఈ అవార్డు సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చింది. 'నెట్‌ఫ్లిక్స్' ఫిబ్రవరి 6 నుంచి స్ట్రీమింగ్ అవుతోంది. ఆ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శితమైన తొలి మరాఠీ సినిమా కూడా ఇదే కావడం విశేషం. 'క్యాక్టస్ పియర్స్' టైటిల్‌తో మరాఠీలో రూపొందగా.. సన్‌డ్యాన్స్ చిత్రోత్సవంలో 'సబర్ బొండా' పేరుతో ప్రదర్శించారు.ఈ సినిమాని భూషణ్ మనోజ్, సురాజ్ సుమన్ ప్రధాన పాత్రల్లో రోహన్ పరశురామ్ తెరకెక్కించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన ఇద్దరు స్వలింగ సంపర్కుల కథగా ఈ సినిమా రూపొందింది. తండ్రీకొడుకుల సెంటిమెంట్‌కూ ఇందులో ప్రాధాన్యం ఉంది. గతేడాది జనవరిలో అవార్డు దక్కించుకున్న ఈ సినిమాని 'గోథెన్‌బర్గ్ ఫిల్మ్ ఫెస్టివల్'లోనూ ప్రదర్శించారు. సెప్టెంబరులో థియేటర్లలో విడుదలైంది. టాలీవుడ్ హీరో రానాకు చెందిన 'స్పిరిట్ మీడియా' సంస్థ డిస్ట్రిబ్యూట్ చేయడం విశేషం.